ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 12-01- 2025 | సంపుటి: 15 , సంచిక: 284, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## నెలాఖరు కల్లా 'ఉస్మానియా'కు

# శంకుస్థాపన

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డిజైన్**

**గోషామహల్ లో ఆ దిశగా చర్యలు చేపట్టండి - అత్యాధునిక వసతులతో నిర్మించాలి**

**గ్రీనరీ, పార్కు కూడా ఉండేలా చూడండి - అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, జనవరి 11 (ప్రజాకలం ప్రతినిధి):** ఈనెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు సీఎం. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## పత్రికారంగంలో నూతన ఒరవడి

# ప్రజాకలం దినపత్రిక

**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పత్రికలది కీలకపాత్ర**

**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజా కలం పత్రిక నిలవాలి**

**ప్రజా సమస్యలు పరిష్కరించడానికి పత్రికలు కృషి చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం జనవరి 11( ప్రజాకలం న్యూస్)** ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ప్రజాకలం దినపత్రిక సఫలికృతమైందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ధరణి పేరుతో భూములన్నీ

# దోచుకున్నారు



**- ప్రభుత్వ భూములను ప్రైవేటుపరం చేశారు**

**- కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపాలి.. బుల్డోజర్లు దించాలి**

**- కేంద్ర మంత్రి బండి సంజయ్**

**సిరిసిల్ల, జనవరి 11 (ప్రజాకలం ప్రతినిధి):** : 'గత బీఆర్ఎస్ పాలకులు, కేసీఆర్ కుటుంబ సభ్యులు ధరణి పేరుతో భూములన్నీ దోచుకున్నారు. ప్రభుత్వ భూములన్నీ ప్రైవేటు పరం చేశారు. అలాంటి వారిని ఉపేక్షించవద్దు' అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల భూములను కబ్జా చేసిన వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కలెక్టర్‌ను కోరుతున్నానన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలన్నా, మంచి పనులు చేయాలన్నా ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకుండా పోయాయని చెప్పారు.ప్రభుత్వ భూములన్నీ ప్రైవేటుపరం చేశారని, ఇకపై అలా జరగడానికి వీల్లేదని, బుల్డోజర్లు దించాలన్నారు. రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు పోవాలని భావిస్తున్నానని, దారి తప్పుతున్నోళ్లను దారికి తెచ్చేందుకు యత్నిస్తానని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కబ్జా చేసిన స్థలాలు, భవనాలు అన్ని స్వాధీన పర్చుకోవాలని కలెక్టర్, ఎమ్మెల్యేలను కోరారు. ధరణి పేరుతో భూములన్నీ దోచుకున్నారని, ఒక కుటుంబమే లాభపడిందని చెప్పారు.గత పాలకులు ప్రశ్నించే గొంతును నొక్కారని, మధ్యతరగతి వ్యక్తులకు అధికారంవస్తే పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి రిపోర్ట్

# కేసీ దగ్గరుంది



**టీచర్ల ఎమ్మెల్సీ స్థానాల్లో మిత్రపక్షాలకు మద్దతు**

**రెండు, మూడు రోజుల్లో 'గ్రాడ్యుయేట్' అభ్యర్థి ప్రకటన**

**పరిశీలనలో నలుగురి పేర్లు - దానం వ్యాఖ్యలను పరిశీలించాక డెసిషన్**

**చిట్ చాట్లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

2లో

# అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేస్తాం

## ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు బాధ్యత నాదే!

**గిరిజన, ఆదివాసీ కాంగ్రెస్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో భట్టి**



నాగార్జునసాగర్, జనవరి 11 : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను సంపూర్ణంగా అమలు చేసే బాధ్యత తనదేనని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తాను చీఫ్ విప్‌గా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సమావేశపరిచి అధిష్ఠానానికి ఒక నివేదిక ఇచ్చి తప్పకుండా అమలు చేయాలని కోరానని గుర్తు చేశారు. అనంతరం డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ఆమోదం పొందిందన్నారు. ఈ నేపథ్యంలో, సబ్‌ప్లాన్‌పై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో నిర్వహించిన 'అఖిల భారత గిరిజన, ఆదివాసీ కాంగ్రెస్ ప్రతినిధుల సా?ధికారత శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం' శనివారం జరిగింది. దీనికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా, ఆర్థిక మంత్రిగా కాంగ్రెస్ పార్టీ తనకు అవకాశం కల్పించిందని.. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను తూచా తప్పకుండా అమలు చేసే విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. సబ్‌ప్లాన్ చట్టాన్ని సర్వరోగ నివారిణిగా భట్టి అభివర్ణించారు. అన్ని శాఖల సెక్రటరీలను సమావేశపరిచి.. సబ్‌ప్లాన్ ప్రకారం నిధులు కేటాయింపు జరుగుతుందా లేదా అనే నివేదికలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే పలు శాఖల నుంచి నివేదికలు వచ్చాయని, త్వరలో వాటిపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తానన్నారు. సబ్ ప్లాన్ కింద ప్రభుత్వం 10 శాతం నిధులు ఇస్తుందని చెప్పారు. అటవీ హక్కుల చట్టాన్ని సంపూర్ణంగా అమలుచేస్తామని.. దీంతో అటవీ సంపదలో గిరిజన, ఆదివాసీలకు అన్ని హక్కులు లభిస్తాయని భట్టి తెలిపారు. ఐటీడీఏలకు పునరుజ్జీవం కల్పిస్తామని, గిరిజన ఆదివాసీ నిరుద్యోగులకు శిక్షణను ఇచ్చి స్వయం ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. రూ.22,500 కోట్లు ఖర్చు చేసి మొదటి దశలో 4.5 లక్షల మందికి ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఇందుకోసం రూ.5 లక్షలు ఇస్తున్నామని, ఎస్సీ, ఎస్టీలకు అదనంగా ఒక లక్ష కలిపి రూ.6 లక్షలు ఇవ్వనున్నట్లు భట్టి తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి కోసం అనేక చట్టాలను చేసింది కాంగ్రెస్ పార్టీనేనని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సబ్‌ప్లాన్‌ను నిర్వీర్యం చేసిందని, డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్టాన్ సంపూర్ణంగా అమలవుతుందని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పాలనలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. 2029లో రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని ఉత్తమ్ పేర్కొన్నారు.

# విహారయాత్ర విషాదం

**కొండపోచమ్మ జలాశయంలో ఐదుగురు యువకుల దుర్మరణం**

**అంతా హైదరాబాద్ నగర వాసులే.. - మృతుల్లో ఇద్దరు సొంత అన్నదమ్ములు**

**20 నిమిషాలు సాయం కోసం పిలుపు - 7 గంటల గాలింపు.. మృతదేహాలు లభ్యం**



గజ్వేల్ జనవరి 11: ఆ ఏడుగురు యువకులు మధ్యతరగతికి చెందిన బాల్య స్నేహితులు..! అంతా చిన్నచిన్న పనులు చేసుకునే నిరుపేద కుటుంబాలకు చెందినవారే..! సంక్రాంతి సెలవులను సరదాగా గడుపుదామనుకున్నారు. అనుకున్నదే తడవుగా కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ అందాలను తిలకించి, సెల్ఫీలు దిగి.. సాయంత్రానికి తిరిగి వద్దామనుకున్నారు. అయితే.. వారి స్నేహంపై కన్నుకుట్టిన విధి.. ఐదుగురిని కబళించింది. విహారయాత్ర విషాదంగా ముగిసింది. మరణంలోనూ ఐదుగురు మిత్రులు కలిసి ఉండడం వారి కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగిల్చింది. పోలీసులు, మృతుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. హైదరాబాద్ భోలక్‌పూర్ సమీపంలోని ఇందిరానగర్‌కు చెందిన గ్యార నర్సింగరావు-జయంతిల ఇద్దరు కుమారులు ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్ గ్యార ధనుశ్(19), టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతూ.. కుటుంబ ఫొటోగ్రఫీ వ్యాపారంలో సాయం చేస్తున్న గ్యార లోహిత్(17), బన్సీలాల్‌పేటకు చెందిన చీకట్ల కిషన్-సుమలతల ఏకైక కుమారుడు చీకట్ల దినేశ్(17), అత్తాపూర్ జనప్రియ కాలనీకి చెందిన అనిత చిన్న కుమారుడు సాహెల్ దీపక్ సుతార్(19), ఖైరతాబాద్ చింతల్‌బస్తీకి చెందిన ఉప్పల కోటేశ్-స్వప్నలకు చిన్న కుమారుడు ఉప్పల జతిన్(17), ముషీరాబాద్ రాంనగర్‌కు చెందిన కొమారి మృగాంక్, ముషీరాబాద్ హ్యారీకాలనీలో నివసించే మహ్మద్ ఇబ్రహీం శనివారం ఉదయం 9 గంటల సమయంలో.. కొండపోచమ్మ దేవాలయానికి వెళ్తున్నట్లు ఇళ్లలో చెప్పి ద్విచక్ర వాహనాలపై బయలుదేరారు. మధ్యాహ్నం 12 గంటల సమయానికి మర్కుక్ మండల కేంద్రంలోని కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్‌కు చేరుకున్నారు. సేఫ్టీవాల్ దాటి లోనికి వెళ్లిన వీరంతా.. మధ్యాహ్నం 12.30 సమయంలో సరదాగా నీళ్లలో దిగి సెల్ఫీలు దిగాలనుకున్నారు. మృగాంక్, ఇబ్రహీం గట్టునే ఉండగా.. మిగతావారు నీళ్లలోకి దిగారు.

తరువాయి 2వ పేజీలో...

# నెలాఖరు కల్లా 'ఉస్మానియా'కు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి...

కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**హైదరాబాద్‌లో భూగర్భ విద్యుత్ వ్యవస్థ**

భూగర్భంలో విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయడంపై దృష్టి సారించాలని విద్యుత్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అండర్ గ్రౌండ్ విద్యుత్ తీగల ఏర్పాటు, నిర్వహణపై వివిధ దేశాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ–2025'ని శనివారం ఆవిష్కరించిన సీఎం రేవంత్ ఆ తర్వాత విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్యుత్ తీగలతోపాటు అన్ని రకాల కేబుళ్లు భూగర్భంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో అన్నారు. భూగర్భ వ్యవస్థ వల్ల విద్యుత్ చౌర్యం, ప్రకృతి వైపరిత్యాలప్పుడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వంటివి ఉండవని పేర్కొన్నారు. అలాగే, రాబోయే వేసవిలో రాష్ట్రంలో ఏ ప్రాంతంలో కూడా విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా డిస్కమ్‌లు సిద్ధం కావాలని ఆదేశించారు. అలాగే, ఆదివాసీ గూడేలల్లో గృహాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. ఇక, పదేళ్ల క్రితం మంజూరైన పరిగి 400 కేవీ సబ్‌స్టేషన్ పనులపై నివేదిక అందజేయాలని ఆదేశించారు. గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనం నిర్మించనున్న నేపథ్యంలో స్టేడియం పక్కనే ఉన్న సబ్ స్టేషన్‌ను మరోవైపు తరలించాలని సూచించారు.

**సర్కారును నియంత్రించాలని చూస్తే సహించేది లేదు**

రాష్ట్రంలో త్వరలోనే కొత్త బ్రాండ్లతో కూడిన బీర్లు రానున్నాయి. ఈ మేరకు బీర్ల ఉత్పత్తి కోసం మద్యం కంపెనీలను ఆహ్వానించాలని.. దరఖాస్తులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరిలోపు కంపెనీలను ఖరారు చేసి, మార్చి నుంచే కొత్త బ్రాండ్లు షాపుల్లోకి వచ్చే విధంగా ముందుకెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదంటూ రాష్ట్రంలోని ప్రముఖ బీర్ల తయారీ కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్(యూబీ) బీర్ల ఉత్పత్తిని నిలిపివేసిన విషయం తెలిసిందే. బీర్ల విక్రయాల్లో ఈ కంపెనీ దాదాపు 70శాతం వాటా కలిగి ఉండటంతో రాష్ట్రంలో త్వరలో బీర్ల కొరత ఏర్పడే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఖజానాకు అధిక ఆదాయం కావాల్సినప్పుడల్లా గత ప్రభుత్వం మద్యం ధరలు పెంచి వినియోగదారులపై భారం మోపింది. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ధరలు పెంచలేదు. పెంచాల్సిందే అంటూ మద్యం తయారీదారులు పేర్కొనడం.. ప్రభుత్వాన్ని నియంత్రించాలని చూడటమే అవుతుంది. అలాంటి బ్లాక్‌మెయిలింగ్ బెదిరింపులకు ప్రభుత్వం తలొగ్గదు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకొచ్చే కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం పాటించాలని, దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని, ప్రధానంగా కంపెనీల నాణ్యత ప్రమాణాలనూ పరిగణనలోకి తీసుకోవాలని, ఎలాంటి వివాదాలకు తావివ్వొద్దని అధికారులను సీఎం ఆదేశించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు తీసుకునేందుకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని, నెల రోజుల గడువు ఇవ్వాలని సూచించారు. కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని చెప్పారు. ఇటీవల యునైటెడ్ బేవరేజెస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిందని సీఎం దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని పరోక్షంగా యూబీ కంపెనీని ఉద్దేశించి పేర్కొన్నట్లు తెలిసింది. ప్రత్యామ్నాయ అవకాశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఏపీ, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరలను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని త్రిసభ్య ధరల నిర్ణయ కమిటీ (ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ) నివేదిక ఆధారంగా ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. గత ఏడాదిగా ఎక్సైజ్ శాఖకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు క్రమంగా క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. కాగా ప్రస్తుతం రాష్ట్రంలో 9 మద్యం, 6 బీర్ల తయారీ కంపెనీలున్నాయి. మొత్తం 51 కంపెనీలు 1031 రకాల మద్యాన్ని తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ (టీజీబీసీఎల్)కు సరఫరా చేస్తున్నాయి. కొత్త కంపెనీలను ఆహ్వానించడంతో మరిన్ని కంపెనీలు, మరిన్ని కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, కమిషనర్ హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విహారయాత్ర విషాదం

మొదటి పేజీ తరువాయి...

కాసేపటికే ఒకరితర్వాత ఒకరు నీటిలో జారిపడి, గల్లంతయ్యారు. గట్టున ఉన్న ఇద్దరూ "హెల్ప్.. హెల్ప్.." అంటూ అరిచారు. డయల్–100కు ఫోన్‌చేసి, పోలీసులకు సమాచారం అందించారు. నీటిలో మునిగిపోతున్న సాహెల్ కూడా 20 నిమిషాల పాటు.. "హెల్ప్.. హెల్ప్" అంటూ అరుస్తూనే ఉన్నా.. రిజర్వాయర్ లోపల ఉండడంతో ఎవరూ వినలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని, గాలింపు చేపట్టారు. సమాచారం అందుకున్న సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, గజ్వేల్ ఏసీపీ కె.పురుషోత్తంరెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు హుటాహుటిన ఘటనాస్థలికి వచ్చి, 20 మంది గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలను చేపట్టారు. దాదాపు ఏడు గంటల పాటు గాలింపు కొనసాగింది. ఓ దశలో బోట్‌ను తెప్పించి, గాలించారు. సాయంత్రం 5.30 సమయంలో దినేశ్ మృతదేహాన్ని వెలికి తీశారు. ఆ తర్వాత రెండు గంటల వ్యవధిలో మిగతా నాలుగు మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబీకుల రోదనలతో కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్, గజ్వేల్ ఆస్పత్రి మార్మోగిపోయాయి. నూనుగు మీసాల వయసున్న చిన్నారులు తిరిగిరాని లోకాలకు చేరుకోవడంతో.. బంధుమిత్రులు కన్నీరుమున్నీరయ్యారు.

**అంతా నిరుపేదలే..**

మృతిచెందిన ఐదుగురు యువకులు అంతా నిరుపేదలే. ముగ్గురు మినహా.. మిగతా వారంతా స్విగ్గీ, మెకానిక్ వంటి చిన్నచిన్న పనులు చేస్తూ.. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నారు. ధనుష్, లోహిత్‌ల తండ్రి నర్సింగరావు ఫొటోగ్రాఫర్. లోహిత్ ఇంజనీరింగ్ చేస్తున్నా.. తన అన్న ధనుష్, తండ్రికి ఫొటోగ్రఫీలో సహకరించేవాడు. ఇద్దరు కుమారులు చనిపోవడంతో.. ఆ కుటుంబాన్ని ఓదార్చడం ఎవరితరం కావడం లేదు. పాలిటెక్నిక్ డిప్లొమా చేస్తున్న ఉప్పల జతిన్ తండ్రి కోటేశ్ ఆటోడ్రైవర్. "ఉదయం 7 గంటలకు నా చేతి పాలు తాగి బయలుదేరిన బిడ్డ'' అంటూ జతిన్ తల్లి స్వప్న కన్నీరుమున్నీరవుతున్నారు. సాహెల్‌కు తండ్రి లేకపోవడంతో.. తల్లి వంటపని చేస్తూ, పిల్లలను పోషిస్తున్నారు. సికింద్రాబాద్ చాచానెహ్రూనగర్‌కు చెందిన కిషన్, సుమలత కుమారుడు దినేశ్ డిప్లొమా చదువుతున్నాడు. కిషన్ డ్రైవర్‌గా.. సుమలత ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. టీకేఆర్ ఇంజనీరింగ్ కాలేజీలోనే లోహిత్, దినేశ్ మిత్రులయ్యారు.

**నాలుగేళ్లలో ముప్పై మంది**

నాలుగేళ్లలో కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ 30 మందిని కబళించింది. 2020 మే 29న అప్పటి సీఎం కేసీఆర్ ఈ రిజర్వాయర్‌ను ప్రారంభించగా.. మొదట్లో బండ్‌పైకి సందర్శకులను అనుమతించేవారు. ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడడంతో.. రెండు ర్యాంపులను మూసివేసి, అనుమతిని నిరాకరించారు. దీంతో సందర్శకులు ర్యాంపుల మీదుగా కాకుండా.. కాలి నడకన బండ్‌పైకి వెళ్తున్నారు. ఇదే అదనుగా.. రిజర్వాయర్‌లోకి దిగడం, ఈతకొట్టడం, చేపలను పట్టడం, నీళ్లలో కాళ్లుపెట్టి కూర్చుని, ముచ్చట్లు పెట్టడం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదవశాత్తు జారిపడి, ఈత రాక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఆత్మహత్యలకు కూడా ఈ రిజర్వాయర్ అడ్డాగా మారుతోంది. ఇంత జరుగుతున్నా.. అధికారులు భద్రతను గాలికొదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా ఐదుగురు యువకులు మృతిచెందిన నేపథ్యంలో.. రిజర్వాయర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ దిగ్భ్రాంతి**

కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ ప్రమాదం గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం సమాచారం అందినప్పటి నుంచి ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో ఫోన్‌లో పరిస్థితిని సమీక్షించారు. సీఎం ఆదేశాలతో సిద్దిపేట పోలీసు కమిషనర్‌తోపాటు.. జిల్లా యంత్రాంగం అంతా ఘటనాస్థలికి చేరుకుని, గాలింపు చర్యలను పర్యవేక్షించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి రిజర్వాయర్ వద్ద మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నో టికెట్

**నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సిటింగ్ స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగా పరిగణిస్తున్న కాంగ్రెస్ పార్టీ**

**పరిశీలనలో నలుగురి పేర్లు.. ఈ వారంలోనే నిర్ణయం - టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు!**

హైదరాబాద్, జనవరి 11 : నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఈసారి టికెట్ దక్కట్లేదా? ఆ సీటుకు కాంగ్రెస్ పార్టీ, మరో అభ్యర్థిని నిలబెట్టనుందా? ఈ ప్రశ్నలకు గాంధీభవన్ వర్గాలు అవుననే అంటున్నాయి. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 2019లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన జీవన్‌రెడ్డి.. ప్రస్తుతం మండలిలో కాంగ్రెస్ సభా పక్ష నేతగా కొనసాగుతున్నారు. ఆయన పదవి కాలం మార్చి 29తో ముగియనుంది. ఇటీవల జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలోనూ ఈ సీటుకు జీవన్‌రెడ్డినే అభ్యర్థిగా అధిష్ఠానానికి ప్రతిపాదించాలన్న నిర్ణయం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో సిట్టింగ్ సీటును నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఈ సీటును గెలుచుకునేందుకు అభ్యర్థి పెద్ద ఎత్తున ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. జీవన్‌రెడ్డి ఆర్థిక స్థోమతను




బట్టి పెద్ద మొత్తంలో వెచ్చించలేరనే భావనతో ఇతరుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, పార్టీ నేతలు ప్రసన్న హరికృష్ణ, వెల్చాల రాజేందర్‌రావు, మాజీ డీఎస్పీ గంగాధర్ పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నాయి. నాలుగు ఉమ్మడి జిల్లాల స్థానిక నాయకత్వాలను సంప్రదించిన తర్వాత అధిష్ఠానానికి టీపీసీసీ ప్రతిపాదన పంపనుంది. వారం రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తి కానుందని, అధిష్ఠానం.. అభ్యర్థిని ఖరారు చేసి ప్రకటించనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. టీచర్ ఎమ్మెల్సీల ఎన్నికలకు సంబంధించి మిత్రపక్ష పార్టీలకు చెందిన టీచర్ యూనియన్‌ల అభ్యర్థులకు మద్దతివ్వాలన్న యోచన చేస్తున్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలన్నదానిపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు.

# పత్రికారంగంలో నూతన ఒరవడి ప్రజాకలం దినపత్రిక

మొదటి పేజీ తరువాయి...

ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన జర్నలిస్టులతో చిట్ చాట్ కార్యక్రమంలో ఆయన ప్రజాకలం దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను,సామాజిక అంశాలను నిరంతరం ప్రజలకు చేరవేస్తూ ప్రజాకలం దినపత్రిక అగ్ర స్థానంలో నిలిచిందన్నారు. సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను,సమగ్ర సమాచారాన్ని అందరికంటే ముందు ప్రజలకు అందించడంలో ప్రజాకలం పత్రిక ముందువరుసలో ఉందని వెల్లడించారు. అతి తక్కువ కాలంలోనే పత్రికా రంగంలో ప్రజాకలం దిన పత్రిక నూతన ఒరవడిని సృష్టించిందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలను మీ సమస్యలుగా భావించి ప్రతినిత్యం ప్రజల కోసం పనిచేసేలా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి పొంగులేటి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డి పి ఆర్ ఓ, తంబూరి దయాకర్ రెడ్డి, ఏసిపి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ బాబు, రిపోర్టర్స్, రాయబారపు రమేష్, ఎస్.కె రోబో, ఎస్ఎంపల్లి కృష్ణ, రవి, రవిబాబు, భాగ్యరాజ్, కొండా శ్రీనివాస్, పెండ్ర అంజయ్య, మట్టే దేవేందర్, మందుల నాగరాజు, మాతంగి భార్గవ్, కొలకపొంగు సతీష్, కొమ్ము ప్రభాకర్, చిర్రా రవి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అందరి రిపోర్ట్ కేసీ దగ్గరుంది




## టీచర్ల ఎమ్మెల్సీ స్థానాల్లో మిత్రపక్షాలకు మద్దతు

**రెండు, మూడు రోజుల్లో 'గ్రాడ్యుయేట్' అభ్యర్థి ప్రకటన**

**పరిశీలనలో నలుగురి పేర్లు - దానం వ్యాఖ్యలను పరిశీలించాక డెసిషన్**

**చిట్ చాట్లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, జనవరి 11: తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు పీసీసీ చీఫ్. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ మాట్లాడుతూ.. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు. వచ్చే 20 ఏండ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని హైకమాండ్ గట్టి వార్నింగ్ ఇచ్చిందని తెలిపారు. ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని తెలిపారు. కార్పోరేషన్ పదవుల భర్తీ నెలలోపు అయిపోతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు.

# కాంటోన్మెంట్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎదురు చూపు?

**ఇండ్ల సర్వే చేశారా? చేస్తారా? అయోమయంలో లబ్ధిదారులు**






**కాంటోన్మెంట్ జనవరి 11 ప్రజాకలం**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కానరావడం లేదు. ప్రభుత్వం ఇస్తామని చెప్పిన

ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ది దారులు ఇప్పటికే దరఖాస్తు చేశారు.కాగా దరఖాస్తుల్లో ఏమైనా తప్పులు జరిగినా, పొరపాటున తప్పుడు సమాచారం ఎంటర్ చేశారా అనే విషయాల పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేస్తోంది.సూపర్ చెక్ పేరుతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన కింద ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం విడుదల చేసిన యాప్ ద్వారా కూడా ఆన్ లైన్ లో అప్లికేషన్లను స్వీకరిస్తున్నారు.

ఇప్పటివరకు రాష్ట్రంలో 80 ,54,554 లక్షల దరఖాస్తులు అందాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మరోసారి క్రాస్ చెక్ చేస్తున్నారు.ఇంటింటికి వెళ్లి సర్వే వివరాలు జల్లెడపడుతున్నారు. 68,57,216 మంది దరఖాస్తులను అధికారులు యాప్ ద్వారా సేకరించారు.దరఖాస్తులను మరోసారి పూర్తి స్థాయిలో చెక్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సుమారు 4 లక్షల ధరకాస్తులను హౌసింగ్ శాఖ అధికారులు సంబంధిత మండలాలకు, మున్సిపల్ అధికారులకు పంపారు.ధరకాస్తుదారుల ఇళ్లకు వెళ్లి అధికారులు నేరుగా కుటుంబ సభ్యులతో మాట్లాడి దరఖాస్తులను క్రాస్ చెక్ చేయనున్నారు.ఇందిరమ్మ యాప్ లో నమోదు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయా?తప్పుడు సమాచారం ఇచ్చారా అనే విషయాలను కూడా ఆరా తీయనున్నారు.

తప్పుడు సమాచారం నమోదైతే అందుకు బాధ్యులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకొనున్నారు. గ్రామ సభల ద్వారా లబ్ధిదా రులను ఎంపిక చేసేందుకు రంగం సిద్ధం చేశారు.జనవరి 10న నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టత ఇచ్చారు. ఇందిర మ్మ ఇళ్లతో పాటు రైతు భరోసాకు సంబంధించి, వ్యవసాయానికి ఉపయోగమైన భూముల వివరాలను గ్రామసభల్లో ప్రకటించాలని కోరారు. అక్కడే ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక కూడా చేయనున్నారు.జిల్లా ఇంచార్జ్ మంత్రులసమక్షంలో ఇందిరమ్మ కమిటీలకు ఆమోదం తెలిపనున్నారు.జనవరి నెలాఖరుకు లబ్ధిదారుల జాబితాను ప్రకటించేలా ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు.



## గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, జనవరి 12, 2025



## ఆలయ నిర్మాణానికి విరాళం



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ కోసం ధర్మపురి వెంకట రమణ కేశవ హాస్పిటల్ వారు అక్షరాల ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు 1,01,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో మహారాజ పోషకులుగా సభ్యత్వం తీసుకున్నారు. ఆలయక కమిటీ పద్మశాలి పట్టణ అధ్యక్షుడు ధ్యాన పెల్లి రాజారాంకు విరాళము అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపల్లి.రాజారాం, ఆనంద్, భాస్కర, సత్యం, నరేశ్, గురుడు హన్మాండ్లు,మ్యాన సతీశ్, వడ్డేపల్లి చిన్న చిన్నయ్య, శ్రీనివాస్, గంగాధర్, రమణ, శ్యామ్, వివేకానంద్, మచ్చేందర్, ప్రవీణ్, సాంబారి హరీశ్, వంగరి ద్విజేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) పట్టణంలోని విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరెస్పాండెంట్ పుల్ల ప్రదీప్ గౌడ్, డైరెక్టర్ శ్రీరామ్, భూపాల్ గౌడ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడారై ఉత్సవాలు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 108 కూడరై లో పాయసంతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఆదివారం రోజున గోదాదేవి కళ్యాణము జరుగునని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు మహాజన నర్సింలు తెలిపారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం శ్రీ గోదారంగనాదస్వామి గోదాదేవి కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో అత్యధిక భక్తులు హాజరైయ్యారు. కల్యాణ అనంతరం శ్రీ రంగనాథ గోదాదేవి అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పరిమి నరసయ్య, గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్, కౌన్సిలర్ జక్కని సుజాత కుందన్, తోపారపు రాజేందర్, వాల్కోట్ పురుషోత్తం, ప్రోహార్ హేమ చందర్, తోపారం నాగయ్య, ఆర్మూర్ పోచయ్య ,పడిగెల వెంకటేశ్, మంచాల శ్రీనివాస్ కంఠం శరత్ కుమార్ భక్తులు పాల్గొన్నారు

## నరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన మారు నరేందర్ రెడ్డి కుమారుడు మారు సిద్ధార్థ రెడ్డి ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని నరేందర్ రెడ్డి స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి నల్ల తిరుపతి సురేందర్ రెడ్డి ఏళ్లాల రాజలింగం మారంపల్లి రమేష్ పెంటపర్తి శ్రీనివాస్ తుమ్మల లింగారెడ్డి తదితరులు ఉన్నారు







# ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం



ఇబ్రహీంపట్నం జనవరి 11 (ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదావరి రంగ నాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా అలయ కమిటీ సభ్యులు అలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 27 వ రోజు పురస్కరించుకుని కళ్యాణం ఏర్పాటు చేయగా వేదార్చకులు తిరుమలగిరి శ్రీ కొండమాచార్యులు,సామజి నవిన్ చార్యులు శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి,అలివేలు మంగమ్మ,గోదరంగనాయకుల ఉత్సవ మూర్తులను ప్రత్యేక పల్లకిలో గ్రామ ప్రదక్షణ ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించి. కళ్యాణ మండపానికి భాజా భజంతులతో ఎదుర్కొని వచ్చారు. అనంతరం స్వామివార్లకు స్వస్తి పుణ్యా వచనము, జిలకర బెల్లం ,యజ్ఞోపవీతం, బాసింగ ధారణ అనంతరం స్వామివారి పుస్తె మటుకు కట్టించి కళ్యాణం కనుల పండగ నిర్వహించారు. స్వామివారి ఎదుర్కోలు మహోత్సవంలో భాగంగా అర్చకుల గ్రామస్తుల నృత్యాలు కొనసాగాయి.

### వేదమంత్రాలు చర్ల మధ్య జరిగిన ఉత్సవం
### గ్రామంలో కోనసాగిన స్వామి వారి పల్లకి సేవ
### ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు
### దాతల సహకారంతో అన్నప్రసాధ వితరణ



అనతరం మహిళలు స్వామివారికి అమ్మవారికి ఓడిబియాని సమర్పించారు. భక్తులు స్వామివారిలను అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం పంచ హారతి నక్షత్ర హారతి అర్చకులు భక్తులకు ఇచ్చి. ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బర్మ మల్లయ్య, సహకారసంమ చైర్మన్ అంకతి రాజన్న, తాజామాజీ సర్పంచ్ సున్నం నవ్యశీ,మాజీ ఎంపీటీసీ పెంట లక్ష్మీ, నాయకులు సున్నం సత్యం, పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి,అరె రమేష్ అలయకమిటి సభ్యులు సున్నం భుమన్న, రాధరపు దేవదాస్, కోటగిరి శ్రీనివాస్, గుడ్ల శ్రీకాంత్ , కత్రోజ్ సాయికృష్ణ,అరె నరేంధర్, బర్కం సత్యం, ఎడిపెళ్ళి భుమన్న తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

## - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి



పెద్దపల్లి,జనవరి11:(ప్రజాకలం ప్రతినిధి)మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి అన్నారు.శనివారం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొన్నారు.వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వడ్డే ఓబన్న జీవిత ప్రస్థానాన్ని సిబ్బంది చదివి వినిపించారు.జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగా రెడ్డి మాట్లాడుతూ,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తొలిసారి సవాల్ చేసిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డికి మిత్రుడు,జీవితంలోనూ,పోరాటం లోనూ,మరణం లోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను ఈరోజు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.1807 సంవత్సరం జనవరి 11న వడ్డె ఓబన్న జన్మించారు,చిన్నప్పటి నుంచి నరసింహ రెడ్డి తో స్నేహం మొదలై మరణం వరకు కొనసాగిందని అన్నారు.ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం రైతులపై అధికంగా పనులు విధిస్తే 1845 లో సైరా నరసింహారెడ్డి నాయకత్వంలో ఉద్యమ ప్రారంభమైందని,వడ్డె ఓబన్న ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని,బ్రిటిష్ పాలకులతో వీరోచితంగా పోరాడారని అన్నారు.మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని,అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వడ్డె ఓబన్న జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,వడ్డెర సంఘం ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కోర్సు దరఖాస్తు గడువు పొడిగింపు

## - మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి

పెద్దపల్లి,జనవరి11:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మైనార్టీ విద్యావంతులైన యువతకు తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్,కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ తరపున నాలుగు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు కింద కోచింగ్ ప్రారంభించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మేరకు దరఖాస్తు తేదీని ఫిబ్రవరి 15 వరకు పొడగించినట్లు పేర్కొన్నారు.గ్రూప్-1, 2, 3, 4, ఆర్ఆర్‌బీ,ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్‌తోపాటు భవిష్యత్‌లో జరిగే ఇతర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు కోచింగ్ ఉంటుందన్నారు.మైనార్టీ యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్హులైన మైనార్టీ యువత అవసరమైన సర్టిఫికెట్లు,దరఖాస్తును ఫిబ్రవరి 15 వరకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి జె.రంగా రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడారై ఉత్సవాలు



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 108 కూడరై లో పాయసంతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఆదివారం రోజున గోదాదేవి కళ్యాణము జరుగునని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు మహాజన నర్సింలు తెలిపారు.

## నూతన సెంట్రల్ కమిటీ అధ్యక్షునికి కాంగ్రెస్ నేతల అభినందన

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) ముస్లిం సెంట్రల్ కమిటీ మెట్ పల్లి అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ రజీయుద్దీన్ అక్తర్ జాని కి శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల నియోజకవర్గ ప్రచార కార్యదర్శి పుల్ల రాజా గౌడ్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముగ్గుల పోటీలు



రుద్రంగి, జనవరి 11, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం విద్యార్థులకు, పేరెంట్స్ కు, ఉపాధ్యాయులకు ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని అన్ని రంగులతో అందంగా ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు, పేరెంట్స్ కు, ఉపాధ్యాయులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పాఠశాల కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ లు బహుమతులు అందజేసారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సంక్రాంతికి ముందస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదం లో ఆటో బోల్తా పడి పలువురికి తీవ్ర గాయాలు

## - పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ లో జగిత్యాల ఆస్పత్రికి తరలింపు



ఎండపల్లి, జనవరి 11 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని రాష్ట్ర రహదారి పై కిషన్ రావుపేట గ్రామ బస్ స్టేజి వద్ద శనివారం రోజున మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పడి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి వెల్గటూరు మండల కేంద్రం లోని గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లలను సంక్రాంతి సెలవుల సందర్భంగా పిల్లలను తీసుకెళ్లడానికి గోదావరి ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులు ఆటో తీసుకొని వస్తున్నారు మార్గమధ్యలోని కిషన్ రావుపేట వద్దకు ఆటో రాగానే అదుపుతప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ను ఆటో ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో జగిత్యాల ఆస్పత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వైద్యుల కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా ఉప వైద్యాధికారి

గొల్లపెల్లి జనవరి 11 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని రాపల్లి గ్రామంలో వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం చేపట్టగా జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి ఎన్.శ్రీనివాస్ సందర్శించి ప్రతి వారం పిల్లలకు వేసే వ్యాధి నిరోధక ( ఇమ్యునైజేషన్) టీకాలు,గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ దవాఖానలో ప్రసవ వివరాలు, బి.పి, టి.బి రోగుల రిజిస్ట్రార్ తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీధర్ మండల వైద్యాధికారి వై శ్రీకాంత్ హెల్త్ సూపర్వైజర్ ఎన్ నరేందర్ ఆరోగ్య కార్యకర్తలు టి.దేవెదరమ్మ టి.పుష్పాలత ఆశలు కార్యకర్తలు బి. సుజాత ఎన్.లావణ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు



# మళ్లీ వచ్చిపడుతున్న మాయదారి వైరస్ లు

అదిగో పులి అంటే ఇదిగో తోక అనే ప్రపంచం. అందుకే ఇప్పుడు తుమ్మినా దగ్గినా భయం. రోగనిరోధక శక్తి తక్కువుంటేనో, సీజన్ మారితేనో.. చిన్నాచితకా అనారోగ్య సమస్యలు కామన్. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే నాలుగురోజుల్లో అంతా నార్మల్. కానీ కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన తర్వాత ఇప్పుడు కాస్త పడిశం పట్టినా, గొంతు గరగరమన్నా గుండెల్లో దడే. కడుపులో కాస్త మందంగా అనిపిస్తే ఒకప్పుడు ఓ పూట పత్యంచేస్తే సెట్టయ్యేది. కానీ ఇప్పుడు ఏ దిక్కుమాలిన వైరస్ శరీరంలోకి ప్రవేశించిందోనని అనుమానం హార్ట్‌బీట్ పెంచేస్తోంది. ఏం చేస్తాం మరి.. మళ్లీ వచ్చిపడుతున్నాయ్ మాయరోగాలు.చైనాకు రోగమొచ్చింది. ప్రపంచమంతా వణికిపోతోంది. కేసుల ఊసులేదు. ఊహాజనిత ప్రచారాలే తప్ప అధికారికంగా మరణాల సంఖ్య కూడా తెలీదు. చైనాలో మెడికల్ ఎమర్జెన్సీ డిక్లేర్ చేశారంటూ అనధికార వార్తలు. హెచ్ఎంపీ వైరస్ ..హ్యూమన్ మెటా న్యూమో వైరస్. కరోనాకి కజిన్‌లాంటిదే ఈ వైరస్ కూడా. కరోనా ప్రపంచాన్ని కుదిపేసింది. లక్షల ప్రాణాలను గాల్లో కలిపేసింది. మరి హెచ్ఎంపీవీ కూడా అంతే ప్రమాదమా అంటే అవునని చెప్పలేం. ప్రాణాంతకం కాదని కొట్టిపారేయలేం. ఎందుకంటే కరోనా సీజన్‌లో భయమే మనిషిని చంపేసింది. కరోనా వేరియంట్లలాగే హెచ్ఎంపీ వైరస్ టార్గెట్.. మన శరీరంలోని ఊపరితిత్తులే. అసలే కరోనా ప్రభావంతో లంగ్స్ వీకైపోయాయి. ఈ టైంలో కొత్త వైరస్ ఎఫెక్ట్‌పడితే ఏం జరుగుతోందనని భయం.ఓపక్క వైరస్‌ల పుట్టినింట్లో హెచ్ఎంపీ వైరస్ కల్లోలం సృష్టిస్తోందన్న ప్రచారం జరుగుతున్న సమయంలోనే.. అగ్రరాజ్యంలో నోరో వైరస్ వణికిస్తోంది. మరోవైపు పక్షులు, పశువులకే పరిమితమనుకునే బర్డ్‌ఫ్లూతో అమెరికాలో తొలిసారి ఒకరు మృత్యువాత పడ్డారు. అడవి పక్షులకు దగ్గరగా వెళ్లడంతో హెచ్5ఎన్1 సోకి ప్రాణాలు కోల్పోయాడు 65ఏళ్ల వ్యక్తి. వాస్తవానికి కరోనా తర్వాత ప్రపంచమంతా అంతగా చర్చ జరుగుతోంది హెచ్ఎంపీ వైరస్ గురించే. ఎక్కువగా చిన్నపిల్లలు, వృద్ధులు ఈ వైరస్ బారినపడుతున్నట్లు కథనాలొస్తున్నాయి. శీతాకాలం అంటువ్యాధులు త్వరగా ప్రబలుతుంటాయి. జలుబు, జ్వరం, దగ్గు, శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఈ సీజన్‌లో సర్వసాధారణం. చాలామంది వీటికి ఏ టాబ్లెట్టో వేసుకుని ఉపశమనం పొందుతుంటారు. కానీ ఇప్పుడు కొంపదీసి కొత్త వైరస్సేమో అనే భయంతో ఆస్పత్రులకు పరుగులు పెడుతున్నారు. ఇమ్యూనిటీ సిస్టమ్ తక్కువగా ఉన్న పిల్లలు, వృద్ధులపై హెచ్ఎంపీ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. పెద్దగా భయపడాల్సిన పన్లేదన్న మాట బలంగా వినిపిస్తున్నా.. కోవిడ్ 19కంటే తక్కువ ప్రమాదమేం కాదన్న వాదనకూడా వినిపిస్తోంది. ప్రస్తుతానికైనా ఈ వైరస్‌కి వ్యాక్సిన్ లేదు. అలాగని ఇదేం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చిన వైరస్ కాదు. హెచ్ఎంపీ వైరస్ ప్రచారంతోనే జనం ఉక్కిరిబిక్కిరవుతుంటే.. మరోవైపు నోరో వైరస్ విజృంభిస్తోందన్న వార్తలు మరింత భయపెడుతున్నాయి. అమెరికాలో నోరో వైరస్ రోజురోజుకీ తీవ్రమవుతోంది. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ డేటా ప్రకారం ఆ దేశంలో నోరో వైరస్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. నవంబరు నుంచీ అగ్రరాజ్యంలో ఆ వైరస్ బాధితులు పెరుగుతున్నారు. నోరో వైరస్ జీర్ణకోశానికి సోకే వ్యాధి. బాధితులనుంచి నోరో వైరస్ ఇతరులకు వేగంగా సోకే అవకాశముంది. 12నుంచి 48 గంటల తర్వాత లక్షణాలు కనిపిస్తాయి. అతిసారం, వాంతులు, వికారం, కడుపు నొప్పి, జ్వరం, తలనొప్పి, బాడీ పెయిన్స్ ఉంటాయి. వైరస్ సోకిన రెండు రోజులపాటు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. తర్వాత తగ్గుముఖం పడుతుంది. నోరో వైరస్ కూడా కొత్తదేం కాదు. అమెరికాకి ఇప్పుడు సోకింది కాబట్టే ప్రపంచం ఉలిక్కిపడుతోందంతే. గతంలోనే తెలుగురాష్ట్రాల్లో ఈ వైరస్ లక్షణాలపై ప్రజలను ప్రభుత్వాలు అప్రమత్తం చేశాయి. ఆరునెలల క్రితమే హైదరాబాద్‌లో 100కు పైగా కేసులు నమోదయ్యాయి. పాతబస్తీలో తొందరగా వ్యాప్తిచెందిన నోరో వైరస్‌పై అప్పట్లో జీహెచ్ఎంసీ ప్రజలను అప్రమత్తంచేసింది. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల జాబితాలోనే నోరో వైరస్ కూడా ఉంది. పారిశుద్ధ్యం, కలుషిత ఆహారంతోనే ఈ వైరస్ వ్యాప్తిచెందుతుందని గుర్తించారు. ముఖ్యంగా ఈ వైరస్ మధ్య వయస్కులు, వృద్ధులు, గర్భిణులు, కౌమారదశలో ఉన్న బాలికల్లో కిడ్నీ ఇన్ఫెక్షన్స్ కలిగిస్తుందని వైద్యులు చెబుతున్నారు. నోరో వైరస్ కంటే బర్డ్‌ఫ్లూనే ఇప్పుడు అందరినీ భయపెడుతోంది. ఓ పక్క ఈ మాయదారి రోగాలేంటని ప్రజలు తలపట్టుకుంటుంటే.. అటు మార్కెట్లు కూడా షేకవుతున్నాయి. చైనా తర్వాత భారత్‌ను తాకిన హెచ్ఎంపీవీపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తొలి సారిగా స్పందించింది. ఈ వైరస్ ను సాధారణ వైరస్‌గా చెబుతూ అభివర్ణించింది. హెచ్ఎంపీ వైరస్ అంటే హ్యూమన్ మెటాన్యూమోవైరస్ కొత్తది కాదని..దీనిని 2001లోనే గుర్తించామని సంస్థ తెలిపింది. ఇది చాలా కాలంగా ప్రజలలో ఉంది.. ఈ వైరస్ ప్రభావం శీతాకాలంలో పెరుగుతుందని పేర్కొంది. చైనాలో అనేక హెచ్ఎంపీ వైరస్ కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఈ వైరస్ కేసులు భారతదేశంలో కూడా వెలుగులోకి రావడం మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ఆందోళన మరింత పెరిగింది. ఈ వైరస్ కూడా కరోనా లాంటి వినాశనానికి కారణమవుతుందా అంటూ రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ప్రజలు భయాందోళన చెందవద్దని ఇటీవల ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు చెబుతూ కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది.ప్రపంచంలో ఎక్కడ యుద్ధమేఘాలు కమ్ముకున్నా, ఎక్కడ ఏ వైరస్ వ్యాపించినా ముందు కుప్పకూలేది స్టాక్‌మార్కెట్లే. హెచ్ఎంపీ వైరస్ ప్రభావం ప్రజలపైనే కాదు.. ఇటు స్టాక్‌మార్కెట్లపైనా పడింది. దేశంలో కొత్త వైరస్ కేసులు వెలుగుచూడగానే భల్లూకపు కౌగిట్లో చిక్కుకుంది మన స్టాక్‌మార్కెట్. ఈ వారం రోజుల్లోనే దాదాపు 15లక్షలకోట్ల మేర మదుపరుల సంపద ఆవిరైంది.

## ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడికి సన్మానం..



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ రజియోద్దీన్ అక్తర్ జానీ ఎన్నికైన సందర్భంగా శనివారం ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్తర్ జానీ మాట్లాడుతూ. ముస్లిం మైనారిటీ ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీమోద్దీన్, రెహమాన్, అబ్దుల్ రెహమాన్ మదర్, ఫెరోస్, సల్లు, కలీమ్, ముఖీమ్, సుమేర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీసెంట్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





కాల్వశ్రీరాంపూర్,జనవరి11:(ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రీసెంట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్ల ఆయాజ్,సీఈవో తహబిలాల్,శ్రీరాంపూర్ మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష,ఎండి జబీర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కొత్తకు నిదర్శ నంగా రైతులు కష్టపడి పండించిన పంట ఇంటికి రావడం వల్ల సంతోషంతో ఈ పండుగను జరుపుకుంటారని,పిల్లలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా వేషధారణ లో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు.అందరూ సాంప్రదాయాలు సంస్కృతులకు అనుగుణంగా నైతిక విలువలతో జీవించాలని పిల్లలకు మార్గదర్శకాన్ని చేశారు.అనంతరం ముగ్గుల పోటీ లలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.గెలుపొందిన వారిలో ప్రథమ బహుమతి సిహెచ్ మమత సుల్తానాబాద్ రూ. 2వేలు,ద్వితీయ బహుమతి డి.సౌందర్య శ్రీరాంపూర్ రూ. 15 వందలు,తృతీయ బహుమతి ఎం.మౌనిక మల్యాల 1వెయ్యి రూపాయలు,ప్రోత్సాహక బహుమతి టి.స్రవంతి,విద్యార్థుల విభాగాలలో ప్రథమ బహుమతి బి.అక్షిత,ద్వితీయ బహుమతి జి అక్షిత లు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నసీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్,ఫర్జానా,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.పిల్లలు సంక్రాతి పండుగను ప్రతిభించేల హరిదాసు,గోదా దేవి వేశాధారణ లతో,ముగ్గులు, గోబ్బేమ్మలు, గాలిపటాలు, కోడిపందాల నమూనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## సన్ షైన్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




కాల్వశ్రీరాంపూర్,జనవరి11:(ప్రజాకలం ప్రతినిధి)మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల సన్ షైన్ స్కూల్ లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత – రమేష్,కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కరెస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ సూర్య భగవానుడు రాశి మారడాన్ని సంక్రమణం అంటారని కానీ ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి సూర్యుడు సంచరించేటప్పుడు పెద్ద పండుగను జరుపుకుంటారు.అదే సంక్రాంతి పండుగ అంటారని అని అన్నారు.సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరుకుంటుంది.కాబట్టి రైతులంతా సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకుంటారని,రైతులు ప్రకృతిని పూజించడంతో పాటు పశువులను కూడా పూజిస్తరని అన్నారు.నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన తెలుగు పండగలు,వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.అందుకనే ఇంత గొప్ప విశిష్టత గల ఈ సంక్రాంతి పండగ గురించి పిల్లలకు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో మా పాఠశాలలో సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను,దానిని నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ,వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచే క్రమంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించినట్లు తెలిపారు.ఇందులో విజేతలు ప్రథమ బహుమతి మౌనిక రూ.2 వేలు,ద్వితీయ బహుమతి స్వరూప రూ.15వందలు,తృతీయ బహుమతి రిషిత 1వెయ్యి,నాలుగవ బహుమతి సుప్రజ రూ.500,5 ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించగా అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ విద్యార్థులంతా సంప్రదాయ వేషధారణలో విచ్చేసి కార్యక్రమాన్ని ఆనందమయం చేశారు.ఈ కార్యక్రమంలో నిహారిక,మమత, చిత్ర,జెస్సి,నరేష్,శ్రీలక్షిత,లతా సుప్రియ నిహారిక,లీల,సుష్మిత మరియు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్వతాల మల్లీకార్జున స్వామిని దర్శించుకున్న పిఎస్ఆర్

**- ఆలయానికి 2 లక్షల విరాళం అందించిన వెల్గటూరు మాజీ ఎంపీపీ పోనుగోటి శ్రీనివాసరావు - పాత్రికేయుల క్యాలెండర్లు ఆవిష్కరణ**



ఎండపల్లి, జనవరి 11 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో గల శ్రీ పర్వతాల మల్లీకార్జున స్వామివారిని శనివారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, వెల్గటూర్ మండల మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు (పీ ఎస్ ఆర్) దర్శించుకున్నారు, దర్శనానికి విచ్చేసిన శ్రీనివాసరావుకు ఒగ్గుడోలు కళాకారులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం నాయకులు అభిమానులతో కలిసి గుట్టను ఎక్కి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు దేవాలయ కమిటీ సభ్యులకు రూ .2 లక్షలు ఆలయం గోపుర నిర్మాణానికి విరాళంగా అందజేశారు. అంతే కాకుండా త్వరలోనే మల్లీకార్జున స్వామి ఆలయానికి ధ్వజస్తంభం ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేస్తానని మాట ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావుకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువాతో సత్కరిం చారు. అనంతరం శ్రీనివాసరావు తో కలిసి స్వామివారిని దర్శించు కున్న ఎండపల్లి మండల పాత్రికేయ మిత్రులు వారి సంస్థకు సంబంధించిన సూర్య (చిలుక సతీష్) నవ తెలంగాణ (బొడ్డు రాజేశం) క్యాలెండర్లను శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని బొడ్డు రాజేశం చిలుక సతీష్ తెలిపారు.

## రోడ్డు భద్రత అవగాహన తప్పనిసరి : ఎస్ఐ




గొల్లపెల్లి జనవరి 11 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసం అవగాహణ కార్యక్రమాన్ని ఎస్ఐ సతీష్ ఏర్పాటు చేశారు మండల కేంద్రంలోనీ షాపుల యజమానులకు వారిషాపుల ముందు గల బోర్డులను వాహన దారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదాని, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడప రాదని మైనర్లు డ్రైవింగ్ చేయరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించని అతి వేగంగా అజాగ్రత్తగా వాహనులు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో షాపుల యజమానులు ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



## టి యూ డబ్ల్యూ జే ఐజేయు సభ్యత్వాలు తీసుకున్న ఎండపల్లి పాత్రికేయులు

**- ఐజేయు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వాలు**



ఎండపల్లి, జనవరి 11 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ఎండపల్లి మండల పాత్రికేయులు టి యూ డబ్ల్యూ జే సభ్యత్వాలను ఐజేయూ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క లక్ష్మణ్ యాదవ్ శనివారం రోజున ఎండపల్లి ప్రెస్ క్లబ్ లో ప్రారంభించారు. ఐజేయు సభ్యత్వాలు తీసుకున్న పాత్రికేయులు నల్లాల కుమార్, బాల్ సాని శ్రావణ్ కుమార్, నాగ సముద్రాల శ్రీనివాస్, బొడ్డు రాజేశం, బెత్తపు లక్ష్మీరాజం, చిలుక సతీష్, గుండ గంగయ్య, ఉప్పు రమేష్, టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) సభ్యత్వాలు శనివారం రోజున ఎండపల్లి ప్రెస్ క్లబ్ లో ఐజేయూ సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది. గుర్తింపు పొందిన పత్రికల లో యాక్టివ్ జర్నలిస్టు గా పనిచేస్తున్న వారందరికీ అవకాశం ఉంటుందని చాలా తక్కువ టైం ఉన్నదని ఈ నెల 15 వ తేదీ లోపు ఐజేయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగుస్తుందని ఐజేయూ రాష్ట్ర సంఘం కార్యవర్గ సభ్యులు నక్క లక్ష్మణ్ యాదవ్ తెలిపారు.

## కోరుట్లలో సామాజికవేత్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 11(ప్రజా కలం) కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా కోరుట్ల సరస్వతి శిశు




మందిర్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత, ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికి 17 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ అభినందనీయుడని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, న్యాయవాది బొడ్ల శ్రీనివాస్, హరిస్మరణరెడ్డి, డాక్టర్ వేముల రవి కిరణ్, నీలి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించడమే తన లక్ష్యం

**- ముఖ్యమంత్రి ఆదేశాలతో అంతర్గాంలో 108 వాహనం ఏర్పాటు**

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

రామగుండం జనవరి 11: (ప్రజా కలం ప్రతినిధి) అంతర్గాం మండల పరిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసామని. నియోజకవర్గంలోని ప్రజలకు పూర్తి వైద్య సేవలు అందించటమే తన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. శనివారం ఆయన చేతులమీదుగా అంతర్గాం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 108 వాహనాన్ని అయన స్వయంగా నడిపి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా. రామగుండం అభివృద్ధి కోసం బట్టి విక్రమార్క శ్రీధర్ బాబుల చొరవతో ప్రత్యేక నిధులు తుసుకువచ్చామని అన్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులకు రామగుండం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నమ్మన్నారు. ఇంటి ఇంటికి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల క్షేమము కోసం వైద్యులు. ఆశ వర్కర్లు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. స్థానిక రెసిడెన్షియల్ స్కూల్లలోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి, మండల వైద్య అధికారులు, సిబ్బంది. మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, జనవరి 12, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## విద్యుత్ శాఖ ఏడిఈ వెంకటేశ్వర్లు కు సన్మానం..



గోదావరిఖని, జనవరి 11: (ప్రజా కలం ప్రతినిధి) ఇటీవల గోదావరిఖనికి బదిలీ పై వచ్చిన విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేశ్వర్లును ఇష్టా ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి స్వామి, ఏపీఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేజిక్ రాజా, కోల్ ఇండియాస్థాయి క్రీడాకారులు, కళాకారులు చంద్రపాల్ శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛమందించి, శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కోల్ బెల్ట్ ప్రాంతవాసి అయిన వెంకటేశ్వర్లు ఎంతో సౌమ్యుడని, ఉద్యోగరీత్యా పలు ప్రాంతాలలో వివిధ హోదాలలో విధులు నిర్వహించినప్పటికి, తిరిగి మన ప్రాంతానికి బదిలీపై రావడం ఆనందదాయకమన్నారు. వారు ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా ఇటీవలనే నల్ల వజ్రం పురస్కారం అందుకోవడం విశేషమన్నారు. రామగుండం ప్రాంత విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

# అధికారం ఇచ్చినోళ్లను అరిగోస పెట్టే చరిత్ర కాంగ్రెస్ దే

**- రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ సర్కార్**

**- అధికారం ఉన్న లేకపోయినా ప్రజల కోసమే పోరాటం చేస్తాం**

**- మాజీ స్పీకర్,శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసుధనా చారి**

పెద్దపల్లి,జనవరి11:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఎవరైతే అధికారం ఇస్తరో వాళ్ల బాగోగులకు బిన్నంగా ఆర్తనాదాలు కల్పించి అరిగోస పెట్టే చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని మాజీ శాసన సభాధిపతి,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసుధనా చారి అన్నారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బాగంగా చేపట్టిన కెనాల్ పనులతో తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన చేస్తున్న మహాదేవ్‌పూర్ మండలం ఎల్కేశ్వరం,సూరారం గ్రామాల్లో చిన్న కాళేశ్వరం భూనిరాస్వితులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 1956 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టనష్టాలను అనుభవించారన్నారు.ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత ప్రజలను అనేక అన్యాయాలకు గురి చేసిందన్నారు.అయితే వీటన్నింటికి పరిష్కారం ఒక్క తెలంగాణ రాష్ట్ర ఏర్పడటమే అని గుర్తించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ సాధన జీవితాశయంగా చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ ఉద్యమ శక్తికి తలొగ్గిన అప్పటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను ఇచ్చిందన్నారు.అయితే దేశం,రాష్ట్రంలో అత్యధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని,వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని బతికుతున్న తరుణంలో ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఏ రోజు రైతు సుఖంగా ఉన్న సందర్భాలు లేవన్నారు.సాగునీరు, కరెంటు,విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర కోసం గోసపడ్డారని,ఒక సందర్భంలో వ్యవసాయం దండుగ అనే పరిస్థితులు తీసుకువచ్చారన్నారు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతుల ప్రయోజనాల కోసం అనేక మంచి నిర్ణయాలు తీసుకున్నారని,ఆ నిర్ణయాలు ప్రతి రైతు గుండెపై చేయి వేసుకుని ఆనందంగా ఉన్నారన్నారు.బారీ ప్రాజెక్టుల నిర్మాణం,24గంటల కరెంటు,సాగునీరు. చెరువులు, కొనుగోలు కేంద్రాలు,ధాన్యంనిల్వ చేసేందుకు గోదాంల నిర్మాణాలు చేశారని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులు ఒక్కచోట కూర్చుండి చర్చించుకునేలా రైతు వేదికలకు శ్రీకారం చుట్టిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు.కానీ రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది కాలంలోనే రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో రైతుభరోసా,రైతు రుణమాఫీ పేరు చెప్పివోసం చేశారని,ఈనాడు మహాదేవ్‌పూర్ ప్రాంత రైతులు ఏం పాపం చేశారని అన్యాయం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.తమకు నష్టపరిహారం అందలేదని,అన్యాయం జరుగుతుందని మొర పెట్టుకుంటే పోలీసులతో ఇంత దౌర్జన్యం చేయిస్తరా అని ఆయన అసహనం వ్యక్తం చేశారు.రైతులు ఆందోళనలు చేసే పరిస్థితికి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సింది పోయి ముఖ్యమంత్రి ఈ ప్రాంత మంత్రి నియంతృత్వ వైఖరి కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు.తాము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల కోసమే పోరాటం చేస్తున్నామని,కేసీఆర్ నాయకత్వంలో ప్రజా ప్రయోజనాలే ముఖ్యమన్నారు.చిన్న కాళేశ్వరం భూ నిర్వాసితుల ఆందోళనల తీవ్రతను ప్రభుత్వం గుర్తించాలని,ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మంత్రిగా శ్రీధర్‌బాబుకు ఉందన్నారు.ఏడాదిలోనే ఇంత దిగజారి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వాన్ని చరిత్రలో చూడలేదని,కాంగ్రెస్ ప్రభుత్వానిది నిర్మూలణాత్మమైన వైఖరి అని, అన్నింటికి పరిష్కారం పోలీసులే అని బావిస్తోందని,ప్రజలను అణిచివేయాలని చూస్తే తగినబుద్ధి చెప్తారని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు.

**ఏడాదిలో పూర్తి చేస్తమని విఫలమైన మంత్రి**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన మంథని ఎమ్మెల్యే,మంత్రి ఆ విషయంలో విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామన్న విషయంపై మంత్రిని ప్రతిపక్ష హోదాలో తాము ప్రశ్నిస్తే బాధ్యతాయుతంగా పని చేయాల్సిన మంథని ఎమ్మెల్యే ప్రజలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఆనాడు పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం తక్కువ వస్తుందని,ఎక్కువ ఇప్పిస్తామనంటూ మానీఫెస్టోలో చెప్పిందని,కానీ ఈనాడు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అసలు పరిహారం



అందలేదని రైతులు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు.రైతుల సమస్యపై భూపాలపల్లి,పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో ఎక్కడైనా రైతుల కలిసి సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.మంత్రిగా రైతుల కోసం అవసరమైతే ఒక జీఓ తీసుకువచ్చి న్యాయం చేయాల్సింది పోయి నిత్యం సీఎం పక్కన కూర్చుండి పొగిడించుకుంటున్నాడని విమర్శించారు.ఎమ్మెల్యేను,ఎమ్మెల్యే కుటుంబాన్ని నమ్మితే మోసపోయి గోసపడ్డామని అనేక మార్లు తాను చెప్పానని,కానీ ప్రజలు నమ్మి వాళ్లకే అధికారం ఇస్తే కనీసం అధికారం ఇచ్చిన ఈ ప్రాంత ప్రజల వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు.యాసంగి పంటకు సాగునీరు వస్తలేవని మొుత్తుకున్నా పట్టించుకోవడం లేదని,కనీసం జిల్లా కలెక్టర్లు కూడా స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సుమారు 250 కిలోమీటర్ల మేర భూసేకరణ చేశామని,ఎక్కడా ఎలాంటి సమస్య రాలేదన్నారు.తాను ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నప్పుడు రైతుల వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని వాళ్ల అభిష్టం మేరకు పరిహారం ఇప్పించామన్నారు.కానీ ప్రస్తుత ఎమ్మెల్యే మాత్రం ఏ ఒక్క రోజు కూడా రైతుల సమస్యలపై స్పందించడం లేదని,పోలీస్ పహారాలో వచ్చివెళ్తున్నారని అన్నారు.ప్రతి ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చిన ఈ ప్రాంత ప్రజలు, రైతుల గురించి ఆలోచనచేయాల్సిన బాధ్యత మంథని ఎమ్మెల్యేపై ఉందన్నారు.ప్రాజెక్టు పనులు చేపట్టిన ఏజెన్సీసైతం రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇప్పించిన తర్వాతనే పనులు చేయాలని ఆయన సూచించారు. పోలీస్ పహారాలో పనులు కొనసాగిస్తామంటే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ

**- రూ.15 కోట్లతో గదుల నిర్మాణం**

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

గోదావరిఖని, జనవరి 11: (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి రామగుండం ఏరియా– 1 అద్వర్యంలో చౌరస్తా సమీపంలో 'నూతన షాపింగ్ కాంప్లెక్స్' నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలిఠాకూర్, రామగుండం నగర మేయర్



బంగి అనిల్ కుమార్, ఏసీపీ మడత రమేష్, ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్యఅథితులుగా హాజరయి భూమిపూజా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ఇండస్ట్రియల్ ఏరియాలో గోదావరిఖని సింగరేణి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గోదావరిఖని నగర అభివృద్ధే ధ్యేయంగా చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా చౌరస్తా సమీపంలో గతంలో మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ స్థానంలో చిన్నచిన్న షాపులు కోల్పోయిన వారికి సింగరేణి స్థలాన్ని గాంధీనగర్ తాత్కాలిక షాపులు నిర్మించి ఉపాధి కల్పించారన్నారు. వాటిని తిరిగి మున్సిపల్ అద్వర్యంలో తొలగించి నూతన షాపింగ్ మాల్ నిర్మించటానికి ఈ స్థలంలో సుమారు రూ.15 కోట్ల వ్యయంతో సుమారు 344 రూములను సింగరేణి సంస్థ నిధులతో నిర్మించటానికి శనివారం భూమి పూజ చేశారు. ఈ కాంప్లెక్స్ ద్వారా గోదావరిఖని నగరానికి కొత్త రూపు తీసుకొస్తుందని తెలిపారు. ఇదే విధంగా గోదావరిఖని అభివృద్ధి కోసం అనేక పనులను చేపట్టటం జరిగిందని అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా 500 మెగావాట్ల సామర్థ్యం గల హైడ్రో పవర్ ప్లాంట్ అండ్ సోలార్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేయబోతున్నారని తద్వారా మేడిపల్లి గ్రామానికి పూర్వవైభవం రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, మున్సిపల్ కార్పొరేటర్స్ మహంకాళీ స్వామీ, పెద్దెల్లి తేజశ్వని-ప్రకాష్, కొలిపాక సుజాత, దుబాసి లలిత, పాతిపెల్లి ఎల్లయ్య, ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, డిజీఎం (పర్సనల్) కిరణ్ బాబు, అధికారులు డి.వి. రావు, ఆంజనేయప్రసాద్, వరప్రసాద్, అంజనేయులు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పండగకి ఊరెళుతున్నారా..!జర జాగ్రత్త..!!

**అప్రమత్తతే నేరాల నియంత్రణకు అడ్డుకట్ట - మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి**

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 11 (ప్రజా కలం) పండగకి ఊరెళుతున్నారా.. జర జాగ్రత్తగా.. అప్రమత్తతో వ్యవహరిస్తే నేరాలు నియంత్రించవచ్చని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మెట్ పల్లి, సర్కిలు ప్రజలకు సిఐ నిరంజన్ రెడ్డి పలు సూచనలు చేశారు.సోషల్ మీడియా లో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టవద్దని సూచించారు. స్వీయ రక్షణ కు ఇంట్లో సీసీ కెమెరా అమర్చు కోవటం మంచిదన్నారు.ఎవరైనా అను మానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయాల్ 100 కి సమాచారం అందించాలన్నారు.మెట్ పల్లి మరియు సర్కిల్ పరిధిలోని ప్రజలకు పోలీసుశాఖ



సూచనలు,హెచ్చరికలు చేశారు.సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.ఊరికి వెళ్లాల్సివస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని, లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని,వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్ గా నియమించుకోవాలన్నారు. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని,ఆన్ లైన్లో ఎప్పటిక ప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరా లను లైవ్, ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలన్నారు. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలని, ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదని సిఐ నిరంజన్ రెడ్డి సూచించారు. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని మెట్ పల్లి ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## జీవితాలలో వెలుగునిచ్చేది సంక్రాంతి

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్**

పెద్దపల్లి,జనవరి11:(ప్రజాకలం ప్రతినిధి) తెలుగు ప్రజల జీవితాలలో వెలుగునిచ్చేది సంక్రాంతి పండుగని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప అన్నారు.అఖిల గాండ్ల తిలకుల మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించరు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఈర్ల స్వరూప హాజరై మహిళలు వేసిన ముగ్గులను వీక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి సనాతన సంప్రదాయాన్ని ఉమ్మడి కుటుంబ ప్రాముఖ్యతని చాటి చెబుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం



అధ్యక్షురాలు వెన్నంపల్లి లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కుల బంధువులందరికీ బహుమతులు అందజేసిన గానుగ వేదిక సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా చైర్పర్సన్ ఈర్ల స్వరూప కు గండ్ల కులస్తులు ఘనంగా సన్మానించారు.ముగ్గులు పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి మొదటి బహుమతి సుమలత,పోతునురి అఖిల శ్రీ,ద్వితీయ బహుమతి అనూష, సహస్ర శ్రీ,మూడో బహుమతి వెన్నంపల్లి లక్ష్మి,స్వరూప, ముగ్గులు వేసే ప్రతి ఒక్కరికి ప్రత్యేక బహుమతులు చైర్ పర్సన్ ఈర్ల స్వరూప పోతునూరిస్వప్న వెన్నంపల్లి లక్ష్మి వెన్నంపల్లి పుణ్యవతి చేతులమీదుగా అందించరు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోతునూరి స్వప్న,ఉపాధ్యక్షులు వెన్నంపల్లి పుణ్యవతి,పోతునూరీ రేవతి రాజేంద్రప్రసాద్,జక్కం మారుతి వెన్నంపల్లి శ్రీనివాస్,యువజన నాయకులు వెన్నంపల్లి శరత్,లెక్కల నగేష్,వెన్నంపల్లి శశిధర్ ప్రణవి మణి ప్రియ జక్కం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీకొని ఒకరు మృతి

రుద్రంగి, జనవరి 11, (ప్రజాకలం ప్రతినిధి)

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్ర్యాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.



స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కథలాపూర్ మండలం పోసానిపేట నుండి వస్తువ్ను వేడిపెల్లి మండలం రాజలింగంపేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రాజగంగరాం(51) అనే వ్యక్తి బైక్ పై తన స్వగ్రామం రాజలింగంపేట గ్రామానికి వెళ్తున్న క్రమంలో సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మేళ్ళ బాలరాజు అనే యువకుడు హెూండా చైన్ బైక్ పై వస్తుండగా కోరుట్ల వైపు వెళ్తుండగా తాండ్ర్యాల ఎక్స్ రోడ్డుపై ఎదురెదురుగా బైక్ లు డీకోనగా రాజలింగంపేట గ్రామానికి చెందిన రాజగంగరాం అక్కడికక్కడే మృతి చెందగా మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. కాగా రోడ్డు ప్రమాదంపై పోలీసులు విచారణ చేపట్టారు.

**సింగరేణిలో సులభ్ కాంప్లెక్స్ లో పని చేస్తున్న సఫాయి**

## కార్మికులకు సవరించిన వేతనాలు చెల్లించాలి..

**- ఆర్థిక దోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులు**

**- ఏఐటియుసి ఆర్జి వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్**

గోదావరిఖని, జనవరి 11: (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణిలో సులభ్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల కు యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సవరించిన వేతనాలను కాంట్రాక్టర్ చెల్లించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో పని చేస్తున్న సఫాయి కార్మికుల కు యాజమాన్యం అక్టోబర్ 2024



నుంచి ప్రభుత్వ జి.ఓ. నెంబర్ 108 ననుసరించి వేతనాలు సవరించిందని, దీని ప్రకారం జోన్ వన్ లో ఉన్న రామగుండం రీజియన్ లో పని చేస్తున్న వారికి రూ.631.85 పైసలు చెల్లించేందుకు యాజమాన్యం అక్టోబర్ లో ఉత్తర్వులు జారీ చేసిందని, కాని దీని ప్రకారం కాంట్రాక్టర్ లు చెల్లించడం లేదని 510/- రూపాయలు చెల్లించి ఆర్థిక దోపిడీ కి గురవుతున్నారని ఆయన తెలిపారు. యాజమాన్యం స్పందించి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సులభ్ కాంప్లెక్స్ లలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు సవరించిన వేతనాలను చెల్లించాలని, అదేవిధంగా పెరిగిన బకాయి వేతనాలు చెల్లించాలని, ఇట్టి ఉత్తర్వులను కాంట్రాక్టర్ అమలు చేసే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.

# రామగుండంలో డైవర్షన్ పాలన సాగుతోంది..

**- దినదినగండంగా చిరు వ్యాపారుల పరిస్థితి నెలకొంది**
**- ఎన్నికల అప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమైనట్టు**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




గోదావరిఖని, జనవరి 11: (ప్రజా కలం ప్రతినిధి)
రామగుండం నియోజకవర్గంలో డైవర్షన్ పాలన నడుస్తుందని.. అభివృద్ధి జపంతో కుల్చివేతల పర్వం సాగుతుందని, చిరు వ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణ కూల్చివేతలు చేయడంతో వారి జీవితాలను పద్దాయాని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి సుందరీకరణ పేరుతో ఎన్టీపీసీ గోదావరిఖని లో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చి వేనస్త్రా వారి జీవితాలను రోడ్డు మీద తీసుకువచ్చరని, వారు దినదిన గండంగా బతికే పరిస్థితి నేడు నెలకోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామిలను నెరవేర్చకుండా ఈ ప్రభుత్వం, ఈ ఎమ్మెల్యే దాట వేస్తున్నరని ప్రజల గొంతుకగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే ను ప్రశ్నిస్తున్నమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన మహాలక్ష్మి పథకం కింద మహిళలు నెలకు 2500 వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయల పెట్టుబడి సహాయం ఇప్పటి వరకు అమలు కాలేదని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు ఏమైనావో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఏడుపులు పెడబొబ్బలు పెడుతూ మహిళలకు 2500 రూపాయలు వృద్ధులకు నాలుగు వేలు రైతు లకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు సంవత్సర కాలం గడుస్తున్న ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. గత వైభవాన్ని పూర్వ వైభవాన్ని తెస్తా అని స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతున్నడని గత వైభవం అంటే ఈ ప్రాంతం ఒక గ్రామపంచాయతి.. ఒక నోట్ ఫైడ్ ఏరియా.. ఒక మున్సిపల్ ప్రాంతం అన్నారు. ఓసిపి 5 బ్లాస్టింగ్ లతో పరిసర ప్రాంతాల నివాసాలు పూర్తిగా దెబ్బతీంటున్నాయని వాటిపై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడాలన్నారు. సింగరేణి క్వాటర్స్ కు మౌళిక వసతుల కల్పించడం కోసం మాట్లాడాలన్నారు. దుకాణాలను కుల్చడం కాదని ఉన్న ఇళ్లను క్వాటర్లను కపాడాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామిలను నెరవెర్చాలని స్థానిక ఎమ్మెల్యే ను డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేని, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణదాసు మారుతి, బోడ్డు రవీందర్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, జక్కుల తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావన్, శేషగిరి వెంకన్న, ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, రాజేష్, ఆతరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# కరివేద అప్పారావు చిత్రపటానికి నివాళులు అర్పించిన మల్లు నందిని విక్రమార్క

మధిర జనవరి 11 : మధిర పట్టణ ప్రముఖులు, సుశీల విద్యా సంస్థల అధినేత, కరివేద వెంకటేశ్వరరావు మరియు ఎర్రుపాలెం మండల మాజీ ఎంపీపీ చావా అరుణ తండ్రి కరివేద అప్పారావు దశ ధినకర్మలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పాల్గొని కరివేద అప్పారావు చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మరియు వివిధ హొదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




# మధిర వచ్చిన బిఆర్ఎస్ నేతలకు స్వాగతం పలికిన మున్సిపల్ చైర్ పర్సన్, బిఆర్ఎస్ నాయకులు



మధిర జనవరి 11 (ప్రజా కలం న్యూస్)
మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ నివాసంలో బిఆర్ఎస్ నాయకులతో ముచ్చటించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసుదన్ మధిరలో సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు తండ్రి అప్పారావు దశదినకర్మకు విచ్చేసిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ నివాసానికి వచ్చారు, ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలతో మున్సిపల్ చైర్ పర్సన్ స్వాగతం పలికారు అదే విధంగా బిఆర్ఎస్ నాయకులు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారి నివాసంలో కొద్దిసేపు పలు రాజకీయ విషయాలపై చర్చించారు రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మీరెవరు అధైర్య పడవద్దు మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారు అనే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలపై పోరాటాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తల్లూరి జీవన్ మధిర మండలం మరియు టౌన్ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్ పల్లపోతు వెంకటేశ్వర్లు సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు మాజి ఎంపీటీసీ ఇటికల శ్రీను సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరావు ,మునిసిపల్ కో ఓప్షన్ సభ్యులు రాఘవ రావు 11వ వార్డ్ బిఆర్ఎస్ అధ్యక్షులు గద్దల స్వామి , ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ-రామగుండం-తెలంగాణ ప్రాజెక్టు
# అధికారులతో ఇంట్రాక్షన్ సమావేశం






గోదావరిఖని, జనవరి 11: (ప్రజా కలం ప్రతినిధి)
ఎన్టీపీసీ–రామగుండం అండ్ తెలంగాణ ప్రాజెక్టు అధికారులు ఇంట్రాక్షన్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఎన్టీపీసీ టీటీఎస్ లోని మిలీనియం హాల్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీపీసీ ఆర్ డి ఈ చందన్ కుమార్ సమంత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీ చీఫ్ జనరల్ మేనేజర్ 1988 లో రామగుండం నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించానన్నారు. వివిధ ఎన్టీపీసీ పవర్ స్టేషన్లలో వివిధ హోదాలలో విధులు నిర్వహించానన్నారు. ఈ నెల 4న రామగుండం అండ్ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో హెడ్ గా బాధ్యతలు స్వీకరించానన్నారు. ఎన్టిపిసి జ్యోతి తో దీపం వెలిగించి, ఎన్టీపిసి రామగుండం అండ్ తెలంగాణ పనితీరుతో పాటు రామగుండం చుట్టుపక్కల పర్యావరణ పరిరక్షణ, సిఎస్ఆర్ నిధులతో చేసిన వివిధ పనులతో పాటు స్థూలదృష్టిని చూపించే ప్రదర్శనతో ఈవెంట్ ప్రారంభించారు. రామగుండం ప్రాజెక్ట్ హెడ్, మీడియాతో తన ప్రసంగంలో మొదటి పవర్ స్టేషన్ కు తిరిగి వచ్చినందుకు చాలా ఆనందాన్ని వ్యక్తం చేశాం. రామగుండం ప్రాముఖ్యతను, ఎన్టీపీసీ అతిపెద్దదని, దక్షిణ భారతదేశంలో మొదటి తరం పవర్ స్టేషన్ లో ఒకటన్నారు. రామగుండం ప్రాజెక్ట్ హెడ్ గా బాధ్యతలు స్వీకరించే ముందు భిలాయ్, ఆరావళి పవర్ కంపెనీ, నబీనగర్ ప్రాజెక్ట్ హెడ్ గా పనిచేశానన్నారు. ఎన్టీపీసీతో తన ప్రయాణం గురించి వివరించారు. ఎన్టీపీసీ వృద్ధిలో ప్లాంట్ క్రియాశీల పాత్రను ఆయన నొక్కిచెప్పారు. ప్రత్యేకించి తెలంగాణ ప్రాజెక్టును అత్యాధునిక సాంకేతికతలను జోడించి, దాని స్థానాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. ఎన్టీపీసీలో ఇటీవల రామగుండం 40 సంవత్సరాల కార్యాచరణ నైపుణ్యాన్ని, ఎన్టీపీసీ విద్యుత్ రంగంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మైలురాయిని కూడా ప్రస్తావించింది. 40 సంవత్సరాలుగా ఎన్టీపీసీతో కలిసి పనిచేస్తున్న మీడియా దీర్ఘకాల మద్దతును ఆయన అభినందించారు. నిరంతర సహకారం నిరీక్షణను వ్యక్తం చేశారు. ఇరుపక్షాల దృక్కోణాలను చేర్చడం, ఖచ్చితమైన, సమగ్ర సమాచారాన్ని నిర్ధారించడం ద్వారా పారదర్శకతను కొనసాగించడం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. సమాజం యొక్క 'నాల్గవ స్తంభం' అయిన మీడియాతో ఎన్టీపీసీతో సంబంధాన్ని బలోపేతం చేయడానికి, దేశం పురోగతి, అభివృద్ధికి కలిసి పనిచేయడానికి ఈ సంఘటన ఒక అవకాశాన్ని గుర్తించిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హెచ్ఓపీ (ఆర్ అండ్ టీ) సీకే సమంత, జీఎం (ఓ అండ్ ఎం) ఏకే త్రిపాఠి, రామగుండం, జీఎం (ఓ అండ్ ఎం) ఏఆర్ డాష్, జీఎం (మెయింటనెన్స్) సంపత్, జీఎం (సీ అండ్ దీ) సంతోష్ తివారీ, జీఎం(ఆపరేషన్స్) కేసీ సింఘారాయ్, హెచ్ఓహెచ్ఆర్ బిజయ్ కుమార్ సిక్టర్, ఏజీఎం (టీఎస్) డీఎస్ రావత్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వివిధ సమస్యలను చర్చించారు. హెచ్ఆర్ యాష్ యుటిలైజేషన్, ఈఎంజీ నుండి ఇతర సీనియర్ అధికారులు, 50 మందికి పైగా రిపోర్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి అండగా నిలిచిన దామాల రవి

**- దహన సంస్కారాలకు 5000 రూపాయల ఆర్థిక సహాయం**

పాలేరు జనవరి 11(ప్రజా కలం న్యూస్)
ఖమ్మం పట్టణ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం .ఎలువుల యలమంచమ్మ . మృతి చెందిన విషయం తెలుసుకున్న. పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి,అభిమాన బెల్లం వేణు, అనుచరుడు 59వ డివిజన్ బి.ఆర్.యస్ పార్టీ. మాజీ అధ్యక్షులు దామాల రవి, వారి కుటుంబాన్ని పరామ్శించి. ఆర్థిక సహాయం 5.000/– రూపాయలు ఇవ్వడం జరిగింది. దామాల రవి,వారి కుటుంబాన్నీ ఓదార్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి బి.ఆర్.యస్ పార్టీ మరియు నేను అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని వారికి ధైర్యాన్ని,ఆత్మస్థైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో. 59. డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లూరి మధుబాబు . అనబత్తుల వెంకటేశ్వర్లు. మద్దెల ఉపేందర్. నాగటి బిక్షం. వెంపటి సంతోష్. బత్తుల రవి .మరపాక కరుణాకర్. కొట్టే పాపారావు.జాల కోటయ్య. బత్తుల వెంకన్న. నాగంటి గురుమూర్తి. షేక్ జానీ. షేక్ నాగులమీరా. పసుపులేటి కృష్ణ. దారా నాగరాజు.మద్దెల ఉదయ్. చిటిక వినయ్.షేక్ అంజాద్.కుమ్మరి నాగరాజు. మట్టపల్లి ఉదయ్.ఎగురి సంతోష్ .వెలుపుల మల్లికార్జున్. పాగా వెంకట్ కృష్ణ.తదితరులు పాల్గొన్నారు.





# సెపక్ తక్రా ఛాంపియన్ షిప్(2024-2025) ఉమెన్స్ అండ్ మెన్స్ పోటీలు ప్రారంభం..




హనుమకొండ జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి : హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో 34వ సినిసీనియర్ నేషనల్ సెపక్ తక్రా ఛాంపియన్షిప్(2024–2025)ఉమెన్స్ అండ్ మెన్స్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి వివిధ రాష్ట్రల మార్చ్ ను వీక్షించి పోటీలను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.. అనంతరం పెద్దలతో కలిసి క్రీడాకారులు పరిచయం చేసుకొని వారి శుభాకాంక్షలు తెలియజేస్తు క్రీడాకారులు ఆట తీరును పరిశీలించి కాసేపు సరదాగా సెపక్ తక్రా ఆటలు ఆడిన ఎమ్మెల్యే అనంతరం వారు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు క్రీడా వందనాలు తెలిపి ఓరుగల్లు లో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల దేవాలయాలు వెయ్యిస్తంభాల ఆలయం,భద్రకాళి అమ్మవారి ఆలయం,ఖిల్లా వరంగల్ కోటలు,రామప్ప లక్నవరం సరస్సులు చాలా చారిత్రాత్మక సమ్మక్క సారక్క ను సందర్శించాలన్నారు. ఓరుగల్లు అంటేనే పోరుగల్లు ఉద్యమాల గడ్డ ఓరుగల్లు కు ఉన్న చరిత్రను వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు తెలుసుకొవలన్నారు. అలాగే మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తూ ఉత్తమ ప్రతిపాదనలు చాటిన క్రీడాకారులకు 3కోట్ల రూపాయల నజరానా,డీఎస్పీ స్థాయి ఉద్యోగం 1000 గజాల స్థలం క్రికెటర్ మహమ్మద్ సిరాజ్,బాక్సింగ్ నిఖిత్ జరినా ఇద్దరికీ ఒలంపిక్స్ అథ్లెటిక్ భారత్ తరపున మూడవ స్థానం సాధించిన నా వర్ధన్నపేట నియోజకవర్గ పర్వతగిరి మండల ముద్దుబిడ్డ జీవంజీ దీప్తి వరంగల్ లో 500 గజాల స్థలం 1 కోటి రూపాయల నజరానా గ్రూప్ –2 స్థాయి ఉద్యోగం అందించి ప్రోత్సహిస్తున్న గొప్ప మా సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సెపక్ తక్రా ఛాంపియన్షిప్ అధ్యక్షుడు కానుగంటి సురేష్,హనుమకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ,భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షురాలు చందుపట్ల కీర్తి రెడ్డి,డి వై ఎస్ ఓ అశోక్ కుమార్,సెపక్ తక్రా నేషనల్ అధ్యక్షుడు ప్రేమ్ రాజ్, జనరల్ సెక్రెటరీ వీరా గౌడ్ క్యాషియర్ నరేష్,సెపక్ తక్రా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాజిరెడ్డి,వైస్ చైర్మన్ జగన్నాథ స్వామి,లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ నారాయణరెడ్డి,క్రీడా పెద్దలు,వివిధ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థినిలు పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిల మహిళా జూనియర్ కళాశాలలో
# వైభవంగా ముగ్గుల పోటీలు..




వరంగల్ జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ కొత్తవాడ లోని ఏకశిల మహిళా జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రంగోళి ముగ్గులపోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో కళాశాల ఆవరణలో కనులవిందుగా రంగురంగుల ముగ్గులతో సంక్రాంతి పండుగను తలపించేలా ముగ్గులను వేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కళాశాలల చైర్మన్ డా.గౌరు తిరుపతి రెడ్డి పాల్గొని సంక్రాంతి మన హిందూ సాంప్రదాయమని సంస్కృతిని తెలియజేసే పండుగ అని అన్నారు. విద్యార్థినులు జీవితం రంగుల హరివిల్లుగా ఉండాలని కోరుకుంటూ విద్యార్థినుల యొక్క ప్రతిభను ప్రశంశిస్తూ వారికి బహుమతులను అందజేశారు. ఈ వేడుకలో కళాశాల డైరెక్టర్ ముచ్చా జితెందర్ రెడ్డి,ప్రిన్సిపాల్స్ సుదాకర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ హైస్కూల్లో ఉత్సహంగా సంక్రాంతి సంబురాలు..



హనుమకొండ జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి ధర్మ సాగర్ మండలంలోని శ్రీనివాస రామానుజన్ హైస్కూల్లో సంక్రాంతి సంబురాలు ఎంతో ఘనంగా జరిగాయి.పిల్లలు రంగోళి కార్యక్రమాలు మరియు పతంగులు ఎగుర వేశారు.సంక్రాంతి సంబురాల్లో పిల్లలందరూ పాల్గోని ముగ్గుల పోటీలు,బొమ్మల కొలువు,వ్యాస రచన పోటీలో పాల్గోని ఎన్నో బహుమతులు గెలుచుకున్నారు.దానితో పాటు గంగిరెద్దుల వారు,హరిదాసులు నృత్యాలు ఎంతో ఆకర్షనీయంగా నిలిచాయి.ఆట పాటలతో సంబరాలు అంబరాన్ని అంటాయి.పిల్లలు అనేక సాంస్కృతిక కార్యాక్రమాల్లో పాల్గోన్నారు డైరెక్టర్ ముచ్చి రాజిరెడ్డి పిల్లలతో అన్ని కార్యక్రమాల్లో పాల్గోని భోగి మంటలను నిర్వహించారు.దానితో పాటు విద్యార్థులు అన్ని సాంస్కృతిక సంప్రదాయలను భావితరాలకు అందించాలని పిల్లలలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి ఉన్నతంగా తీర్చిదిద్దాలి అని చెప్పారు.కరస్పాండెంట్ ముచ్చ అరుణ రాజిరెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు..




హనుమకొండ జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ జవహార్ కాలనీ గ్రీన్ వుడ్ హైస్కూల్లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో బొమ్మల కొలువు,రంగవల్లులు,పతంగులు,గంగిరెద్దులు,కోడిపుంజులు కనువిందుచేసాయన్నారు.పిల్లలు ఎంతో ఉత్సాహంగా రంగవల్లుల పోటీలో పాల్గొని సంక్రాంతికి సంబంధించిన అన్ని విషయాలను వారి రంగవల్లులతో తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,ఉన్నత ఆశయం,సత్ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు.ఉత్తమ పౌరులుగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తారని తెలిపారు.ఇలాంటి పండుగలు పాఠశాలలో నిర్వహించుకోవడం వల్ల పిల్లలలో మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి భావి తరాలకు మన భారతీయ సంస్కృతి ఆదర్శమవుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ అనిత,స్వరూప,అనిత,సంజీవ్,రమ్య,పద్మ ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గౌతమి హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు..



హనుమకొండ జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ టీఎన్జీవోస్ కాలనీ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులతో ముగ్గులను తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, కరస్పాండెంట్ శ్రీలత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,ఉన్నత ఆశయం,సత్ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు.ఉత్తమ పౌరులుగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తారని ఇలాంటి పండుగలు పాఠశాలలో నిర్వహించుకోవడం వల్ల పిల్లలలో మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి మన సంస్కృతి ఆదర్శమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నప్రభ,విజయలక్ష్మి,రాధిక,లలిత,రస్మి,వేణి పూజ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జూ పార్కు ను సందర్శించిన మంత్రులు..

హనుమకొండ హంటర్ రోడ్డు జనవరి 11 ప్రజాకళ ప్రతినిధి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హంటర్ రోడ్డు కాకతీయ జంతు సంరక్షణ శాల(జూ పార్క్)లో ప్రజా సందర్శనార్థం రెండు పులులను,అదవి దున్నలను విడుదల చేసిన రాష్ట్ర అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,రాష్ట్ర రెవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,%ఖుఖణా% చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి,పీసీసీఎఫ్ డైరెక్టర్ తెలంగాణ అధికారి యేలుసింగ్ మేరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అందరూ జూ పార్క్ మొత్తం కలియతిరిగి పరిశీలించారు.రెండు పులులకు కవేరా,శంకర్ గా నామకరణం చేశారు.ఎంతో చరిత్ర కలిగిన వరంగల్ జూ పార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రజల ఆహ్లాదం వినోదం కోసం వీక్షించాలని అన్నారు.కాకతీయ జంతు ప్రదర్శన శాల సంరక్షణ లో మంత్రులు,ఎమ్మెల్యే,చైర్మన్,మేయర్ ఆర్థికపరమైన సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి శ్రీనివాస్,డీఎఫ్ఓ లావణ్య,సీసీఎఫ్ భద్రాద్రి సర్కిల్ అధికారి భీమా నాయక్, నెహ్రూ జులాజికల్ పార్క్ డైరెక్టర్ సునీల్,వరంగల్ డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, విజిలెన్స్ డీఎఫ్ఓ ముకుంద్ రెడ్డి,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధాన చేసిన భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి భారత రాష్ట్ర సమితి మణికొండ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి




మణికొండ, జనవరి 11, (ప్రజా కలం) భారత రాష్ట్ర సమితి మణికొండ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి ఆధ్వర్యంలో సుమనలిని, అంశుల సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు నరదాగా సంబరాలతో సంతోశముగా ఆట పాటలతో కూడిన చలోక్తులతో 11-01-2025 శనివారం రోజున కే.పీ.ఆర్ కాలనీ రోడ్డు నంబర్ 7 లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలను ఎంపిక చేసిన న్యాయ నిర్ణేత రిటైర్డ్ ప్రొఫెసర్ సుధా మాధవి, ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొనీ గెలుపొందిన మొదటి బహుమతి రమ్యా కి 5000/- రెండవ బహుమతి లతాకి 3000/- మూడవ బహుమతి సంధ్యాకి 2000/- కంసోలేషన్ ప్రైజెస్ విజయ, వనజలకు అందజేసినారు, ఈ సందర్భంగా స్థానిక బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళతో పాటు సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ జూనియర్ కోర్టును ప్రారంభించిన రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 2025.

ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి, ధూల్ మిట్ట, మద్దూర్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు మేము బాధ్యతగా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోల్చితే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని.

ఇప్పుడు పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సంపాదించిన ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తే ఈ ప్రాంతాల కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపాల్ %డి% సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయ వ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అని దానిని సహకారం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్ల రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మిలు హైకోర్ట్ జడ్జిని, జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిస్ట్రిక్ట్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ [illegible] సభ్యులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలు అన్ని రంగాలో ముందుడాలి

### ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసిన తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్




మహేశ్వరం, జనవరి 11,(ప్రజా కలం)

స్త్రీలు అన్ని రంగాలో ముందుడాలని తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ శ్రీ చైతన్య పాఠశాల యందు ముందస్తు సంక్రాంతి వేడుకలు సంబరంగా నిర్వహించారు. ఈవేడుకల్లో భాగంగా విద్యార్థుల పేరెంట్స్ రంగోళి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలకు జడ్జిగా మున్సిపల్ చైర్పర్సన్ హేమలతరాజు, కౌన్సిలర్ భావన సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ హేమలత రాజు మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలో ముందుడాలని స్త్రీలు తలుచుకుంటే దేశ భవిష్యత్తును రాబోయే తరాలను తీర్చి దిద్దగలరని అన్నారు. కౌన్సిలర్ భావన సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులందరు శ్రద్ధతో చదువుకొని వృద్ధిలోకి రావలని అన్నారు.విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను ఉత్తేజ పరిచాయి ప్రిన్సిపాల్ ప్రకాష్ నాథ్ మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ రోజు ఆట వేసిన రంగవల్లుల కారణంగా ఇంద్ర ధనుస్సు భువికి దిగిందా అన్నట్టు ఉందని వర్ణించారు. ఈ ముగ్గుల పోటీలలో గద్దమీది అనసూయ, మొదటి బహుమతిని జోరిగెల ప్రశాంతి రెండవ బహుమతిని, జాజ స్వాతి మూడవ బహుమతిని బొల్లం లత నాలుగవ బహుమతిని గెలుపొందారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు బరిగెల హేమలత రాజు గౌడ్ , భావన సుధాకర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెపల్లి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఎ.జి.యం అలీ, డీన్ వెంకటయ్య, ఎ.ఓ నర్సింహా, ఇంచార్జ్ కల్యాణభార్గవి, కో ఆర్డినేటర్ రమేష్, తులసి, రమ్య, ఉపాధ్యాయులు ఆశ, అరుణ, సుగుణ, అంకిత, సౌజన్య, ప్రశాంతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిలా కాన్సెప్ట్ స్కూల్ లో ముగ్గుల పోటీలు..

హనుమకొండ జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి హన్మకొండ రెడ్డి కాలనీలోని ఏకశిలా కాన్సెప్ట్ స్కూల్ లో శనివారం విద్యార్థుల తల్లులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని రంగురంగుల ముగ్గులువేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా హరిదాసు వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఏకశిల



విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు సంస్కృతీ సంప్రదాయాలను అలవర్చుకోవాలన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమ%శీ%లో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్నా రెడ్డి, ఉపాధ్యాయులు శోభ,జయ,హరిత, పి.జి.యస్.పవన్,హరినాథ్, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురిజాల గ్రామ సమస్యలపై బండి సంజయ్ ని కలిసిన కక్కెర్ల రవీందర్ గౌడ్

### - పలు అంశాలపై వినతి పత్రం అందజేత

నర్సంపేట జనవరి11,(ప్రజాకలం ఎన్నో ఏళ్ల నుండి గురిజాల గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలపైన శనివారం రోజున ఉదయం. BJP తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ పట్టణంలో ఆయన నివాసంలో గురిజాల గ్రామ బీజేపీ సీనియర్ నాయకులు కక్కెర్ల రవీందర్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా గురిజాల గ్రామ అభివృద్ధి, సమస్యలపైన కక్కెర్ల



రవీందర్ గౌడ్ అందజేసిన మెమోరాండం బండి సంజయ్ స్వయంగా చదివి రవీందర్ పట్ల ప్రేమను చూపించారు. సాధ్యమైన వరకు సమస్యల సాధన కొరకు కృషి చేస్తా అని ఆయన అన్నారు. అనంతరం బండి సంజయ్ తో 2 గంటల సమయం ఉన్న కక్కెర్ల రవీందర్ గౌడ్ కొన్ని దేవాలయాలను సందర్శించారు.

## గుర్తు తెలియని వ్యక్తి కి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

### చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన మహేశ్వరం పోలీసులు

మహేశ్వరం, జనవరి 11,(ప్రజా కలం)



మహేశ్వరం నియోజకవర్గం శ్రీశైలం జాతీయ రహదారి వద్ద అర్ధ రాత్రి ఒక గుర్తు తెలియని వ్యక్తి మోహబత్నగర్ గేటు వద్ద, శ్రీశైలం జాతీయ రహదారి మీదుగా రోడ్డు దాటుతుండగా ఒక ద్విచక్ర వాహనం వచ్చి ఢీ కొట్టగా అతను అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. అతనికి తీవ్ర గాయాలు అవడం తో వెంటనే మహేశ్వరం పోలీస్ వారు గుర్తు తెలియని వ్యక్తి ని చికిత్స నిమిత్తం అతనిని ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం అతనికి హాస్పిటల్ లో చికిత్స జరుగుతుంది. అతని వయస్సు సుమారు 50–55 మధ్య కలదు. కావున ఇట్టి వ్యక్తి ఆచూకి తెలిసిన వారు మహేశ్వరం పోలీస్ వారికి ఈ సెల్ నంబర్లకు 8712662684, 87125662404 సంప్రదించాలని మహేశ్వరం పోలీసులు తెలిపారు.

## కంటోన్మెంట్ అభివృద్ధి కోసం 300 కోట్ల కేంద్ర నిధులు. జన్యావుల రామకృష్ణ

కంటోన్మెంట్ : జనవరి 11 ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధి భారతీయ జనతాపార్టీ తోనే సాధ్యమవుతుందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ అన్నారు.కంటోన్మెంట్ మహేంద్ర హిల్స్ లోని తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.తనపై నమ్మకం ఉంచి మరోసారి నామినేటెడ్ మెంబర్ గా అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్రమోదీ,కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా, కిషన్ రెడ్డి, బండి సంజయ్, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,మహంకాళి సికింద్రాబాద్ బీజెపి జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ ధన్యవాదాలు తెలిపారు.రైల్వేలో మహిళా భద్రత మరియు సాధికారత పరివర్తన ప్రయాణం కంటోన్మెంట్ లో తన హాయంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు.ప్రజల కోసం తీసుకువచ్చిన సంస్కరణలను తెలిపారు.కొద్ది రోజుల్లోనే తొందరలో 300 రూపాయల కోట్ల తో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు.కంటోన్మెంట్ వైపు అమృత్ పథకాన్ని కంటోన్మెంట్ లో ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు.బీజెపి పూర్వ, నూతన వార్డ్ అధ్యక్షులను సన్మానించారు.కలిసి మెలిసి పనిచేస్తూ కంటోన్మెంట్ లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయానంద్ , సతీష్, బీఎన్ శ్రీనివాస్, అజయ్ గౌడ్, కిరణ్ కుమార్, బిజెపి శంకర్, అరుణ్ , వీరవర్ధన్, విజయ్ యాదవ్, రాజమల్లేష్, ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి, లతో పాటు నూతన బిజెపి అధ్యక్షులు జైపాల్ రాకేష్, శ్రావణ్, సచిన్, సంతోష్, ప్రతీక్ జైన్, కిట్టు, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.



# రైల్వేలలో మహిళా భద్రత మరియు

# సాధికారత పరివర్తన ప్రయాణం

## : దక్షిణ మధ్య రైల్వే ఐ. జి.- కమ్-పి.సి.ఎస్.సి. అరోమా సింగ్ ఠాకూర్ మరియు దక్షిణ మధ్య రైల్వే అధికారులు



ప్రజా కలం ప్రత్యేకం..



**హైదరాబాద్, జనవరి 11 (ప్రజాకలం ప్రతినిధి):** చలనశీలత అనేది ప్రజల కదలికల గురించి మాత్రమే కాదుబీ ఇది సాధికారత కోసం ఒక సాధనం, హక్కులను ప్రారంభించేది మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి పూర్వగామి. భారతీయ రైల్వేలు రోజుకు 23 మిలియన్లకు పైగా ప్రయాణికులను రవాణా చేసే భారతదేశంలో, చలనశీలత అనేది విద్య, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ మరియు సమాజ భాగస్వామ్యం వంటి అవకాశాలను పొందడాన్ని సూచిస్తుంది. ఈ విస్తారమైన నెట్‌వర్క్‌పై ఆధారపడిన లక్షలాది మంది మహిళలకు, సురక్షితమైన చలనశీలత అనేది ప్రాథమిక హక్కు మరియు సాధికారత సాధనం.

చలనశీలత ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల




భాగస్వామ్యాన్ని పెంచుతుంది, తద్వారా జి.డి.పి వృద్ధికి దోహదపడుతుంది. మెకిన్సే గ్లోబల్ ఇన్స్టిట్యూట్ హైలైట్ చేసినట్లుగా, భారతదేశ శ్రామిక శక్తిలో లింగ అంతరాన్ని తగ్గించడం వలన 2025 నాటికి జి.డి.పికి $770 బిలియన్లు జోడించబడతాయి. ఈ పరివర్తనలో భారతీయ రైల్వేలు మరియు రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్) కీలక పాత్ర పోషించాయి, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ చేరిక మరియు సాధికారతను పెంపొందించే చొరవలను రూపొందిస్తున్నాయి.

ప్రయాణీకుల-కేంద్రీకృత కార్యక్రమాలు

ఆపరేషన్ మేరి సహేలి : ఆపరేషన్ మేరీ సహేలీ ఆర్.పి.ఎఫ్ ప్రయత్నాలలో ముందంజలో ఉంది. ఇది మహిళా ప్రయాణీకుల భద్రతకు, ప్రత్యేకించి ఒంటరిగా, పిల్లలతో లేదా సంరక్షకులుగా ప్రయాణించే వారి భద్రత కోసం 2020లో ప్రారంభించబడింది. 249 అంకితమైన మేరి సహేలీ బృందాలు ప్రతిరోజూ జాతీయంగా సుమారు 500 రైళ్లకు హాజరవుతున్నాయి మరియు ఈ మహిళా ఆర్.పి.ఎఫ్ సిబ్బంది రోజుకు సుమారు 13000 మంది మహిళా ప్రయాణీకులతో వారి ప్రయాణం ప్రారంభం నుండి చివరి వరకు సంప్రదింపులు జరుపుతున్నారు, ప్రయాణంలో సంప్రదింపులు జరుపుతు గమ్యస్థానంలో వారి సురక్షిత డీబోర్డింగ్‌ను నిర్ధారిస్తారు. ఆపరేషన్ మేరీ సహేలీ మహిళా నమ్మకాన్ని పెంపొందించడం మరియు నిరంతర మద్దతు అందించడం ద్వారా, లెక్కలేనన్ని మహిళలకు ప్రయాణ అనుభవాన్ని మంచిగా మార్చి, వారి మానసిక భారాన్ని తగ్గించి, వారి విశ్వాసాన్ని పెంచారు.

ప్రత్యేక మహిళా భద్రతా బృందాలు: ప్రయాణీకుల-కేంద్రీకృత కార్యక్రమాలకు అతీతంగా, ఆర్.పి.ఎఫ్ జోన్‌ల అంతటా ప్రత్యేక మహిళల నేతృత్వంలోని భద్రతా బృందాలను ఏర్పాటు చేసింది. ఉదాహరణకు, దక్షిణ మధ్య రైల్వేలో శక్తి బృందాలు, నార్త్ వెస్ట్రన్ రైల్వేలోని దుర్గా వాహిని బృందాలు, పెట్రోల్ ప్లాట్‌ఫారమ్‌లు, రైళ్లు మరియు అధిక-ప్రమాదకర ప్రాంతాలలో గస్తీ, సంఘటనలకు వేగంగా స్పందిస్తూ మరియు మహిళా ప్రయాణీకులలో కనిపించే భద్రతా భావాన్ని పెంపొందించాయి.

ఆపరేషన్ మాతృశక్తి రైలు ప్రయాణాలలో ప్రసవ వేదనకు గురైన గర్భిణీ స్త్రీలకు సహాయం చేయడానికి ఆర్.పి.ఎఫ్ మహిళా సిబ్బంది తమ విధికి మించి కృషి చేస్తున్నారు. 2024 సంవత్సరంలోనే, రైలు మరియు రైల్వే ప్రాంతాలలో 174 ప్రసవాలకు ఆర్.పి.ఎఫ్ మహిళా సిబ్బంది సహాయం చేశారు.

ఆపరేషన్ నాన్హే ఫారిష్టే రైల్వేపరిసరాలలో ఉన్న సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలను రక్షించడానికి ఒక తీవ్రమైన డ్రైవ్ ప్రారంభించబడింది. 2024 సంవత్సరంలో, ఈ ఆపరేషన్ కింద, 4528 మంది బాలికలను ఆర్.పి.ఎఫ్ రక్షించింది.

ఆపరేషన్ డిగ్నిటీ – సంరక్షణ మరియు రక్షణ అవసరమైన మహిళలతో సహా పెద్దలను రక్షించడంలో ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కూడా కీలక పాత్ర పోషిస్తారు. ఈ వ్యక్తులు ఇంటినుంచి పారిపోయినవారు, వదిలివేయబడినవారు, మాదకద్రవ్యాల బానిసలు, నిరాశ్రయులు లేదా వైద్య సహాయం అవసరమైనవారు కావచ్చు. 2024 లో, దాదాపు 1607 మంది మహిళలు/ బాలికలు రక్షించబడ్డారు.

మిషన్ జీవన్ రక్ష – 2024 సంవత్సరంలో ఈ మిషన్ కింద మొత్తం 1043 మంది మహిళలు/బాలికల ప్రాణాలను మృత్యువు కోరల నుండి రక్షించడంలో ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. మిక్స్‌డ్ ఎస్కార్ట్ – ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ప్రతిరోజూ దాదాపు 1800 రైళ్లకు ఎస్కార్ట్ సేవలను అందిస్తుంది. ఇందులో మిశ్రమ ఎస్కార్ట్ బృందాలు కూడా ఉన్నాయి. మహిళా ఆర్.పి.ఎఫ్ సిబ్బంది రైలు ప్రయాణాలలో ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి పురుష సహోద్యోగులతో కలిసి ఎస్కార్ట్ సేవలను అందిస్తారు. ఈ మిశ్రమ ఎస్కార్ట్ బృందాలను సుదూర మరియు అధిక సాంద్రత కలిగిన రైళ్లలో మోహరించి, ప్రయాణీకులలో, ముఖ్యంగా మహిళల్లో భద్రతా భావాన్ని పెంపొందిస్తూ నేరాలకు కనిపించే ప్రతిబంధకంగా నిలుస్తారు. ఎస్కార్ట్ డ్యూటీలలో మహిళా సిబ్బందిని చేర్చుకోవడం వల్ల కార్యాచరణ ప్రభావాన్ని పెంచుతుంది మరియు ప్రయాణీకుల విశ్వాసాన్ని పెంచుతుంది, లింగ-సున్నితమైన భద్రతా వాతావరణాన్ని సృష్టించడంలో ఆర్.పి.ఎఫ్ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

మిషన్ మహిళలో భాగంగా . సురక్ష , 2024లో, మహిళా ప్రయాణీకులలో మెరుగైన భద్రతా భావాన్ని నిర్ధారించడానికి రైల్వే చట్టం ఆర్.పి.ఎఫ్ కింద మహిళల కోసం ప్రత్యేకించబడిన కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించే సుమారు లక్ష మంది పురుషులపై విచారణ జరిగింది.

ఆపరేషన్ ఆహోత్: మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవడం

మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల యొక్క తీవ్ర ఉల్లంఘన, మహిళలు మరియు పిల్లలపై అసమానంగా ప్రభావితం చేస్తుంది. భారతీయ రైల్వే, దాని విస్తారమైన నెట్‌వర్క్ కారణంగా, తరచుగా ట్రాఫికర్లకు రవాణా కేంద్రంగా మారుతుంది. దీనిని పరిష్కరించడానికి, ఆర్.పి.ఎఫ్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్‌లను లక్ష్యంగా చేసుకుని మరియు బాధితులను రక్షించే ఆపరేషన్ ఆహోత్ ( హ్యూమన్ ట్రాఫికింగ్‌కి వ్యతిరేకంగా చర్య) ప్రారంభించింది . 2023లో మాత్రమే, ఆర్.పి.ఎఫ్ వంద మందికి పైగా మహిళలను రక్షించింది మరియు అనేక అక్రమ రవాణా కార్యకలాపాలను అణిచివేసింది

అంతర్గత సాధికారత: నాయకత్వ పాత్రల్లో మహిళలు

మహిళా సాధికారత పట్ల ఆర్.పి.ఎఫ్ యొక్క నిబద్ధత ప్రయాణీకుల భద్రతకు మించి విస్తరించింది. దాని సిబ్బందిలో 9% మంది మహిళలు ఉండటంతో, ఆర్.పి.ఎఫ్ భారతదేశ సాయుధ దళాలలో అత్యధిక మహిళా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉంది. ఈ చేరిక ప్రతీకాత్మకమైనది కాదుబీ మహిళలు విధానం మరియు కార్యకలాపాలను ప్రభావితం చేసే కీలకమైన నాయకత్వ పాత్రలను పోషిస్తారు. రైల్వే బోర్డులో విధాన రూపకల్పన స్థాయిలలో శ్రీమతి సారికా మోహన్ వంటి మహిళా అధికారుల నాయకత్వం, శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్ రెండవ అతిపెద్ద జోనల్ రైల్వే భద్రతా విభాగానికి నాయకత్వం వహిస్తున్నారు, శ్రీమతి రుచిరా ఛటర్జీ ఆర్. సి. ఐ . ఎల్ జనరల్ మేనేజర్‌గా, శ్రీమతి రేణు చిబ్బర్ దీ. ఎఫ్. ఎఫ్. సి. సి. ఐ. ఎల్ జనరల్ మేనేజర్‌గా ఉన్నారు. ఇవన్నీ మహిళలకు సమర్థవంతమైన పరిష్కారాలను రూపొందించడంలో తాదాత్మ్యంతో నడిచే నాయకత్వం యొక్క ఏకీకరణ యొక్క ప్రాముఖ్యతను ఉదహరించాయి. భారతీయ రైల్వేలోని నాలుగు కీలక విభాగాలకు మహిళా సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్లు నాయకత్వం వహిస్తున్నారు మరియు భారతీయ రైల్వేలో 47 ఆర్.పి.ఎఫ్ థానాలు ఆర్.పి.ఎఫ్ లేడీ ఇన్‌స్పెక్టర్లచే నిర్వహించబడుతున్నాయి. ఇవి కాకుండా, భారతీయ రైల్వేలలోని కొన్ని రైల్వే స్టేషన్లు మరియు ఆర్.పి.ఎఫ్ పోస్టులు పూర్తిగా మహిళా సిబ్బందిచే నిర్వహించబడుతున్నాయి.

ఈ ప్రయత్నాలకు అనుబంధంగా ప్రభుత్వ రైల్వే పోలీస్ (జి. ఆర్. పి.)లో మహిళా డైరెక్టర్ జనరల్స్ మరియు సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ ఉన్నారు. వీరు సమగ్ర ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి ఆర్.పి.ఎఫ్ తో కలిసి పనిచేస్తారు.

ఇతర ముఖ్యమైన ప్రయత్నాలు ప్రగతిశీల ప్రసూతి మరియు చైల్డ్ కేర్ లీవ్ పాలసీలు , ఇవి మహిళలు తమ కెరీర్ పథాలు, జీవిత భాగస్వామి కొలొకేషన్ విధానాలు రాజీ పడకుండా వ్యక్తిగత మరియు వృత్తిపరమైన బాధ్యతలను సమతుల్యం చేసుకోగలవని నిర్ధారిస్తాయి , వివాహిత సిబ్బందిని ఒకే ప్రాంతంలో పోస్ట్ చేయడానికి వీలు కల్పిస్తుంది, అన్ని మహిళల బ్యారక్‌లు స్థాపించబడ్డాయి, దేశంలోని అన్ని ఆర్.పి.ఎఫ్ ఠానాలు మరియు అవుట్‌పోస్టులలో దుస్తులు మార్చుకునే గదులు మరియు ప్రత్యేక టాయిలెట్లు వంటి సౌకర్యాలతో పాటు , గౌరవం మరియు గోప్యతకు నిర్ధారిస్తాయి

సంరక్షకులుగా మరియు నిపుణులుగా మహిళలు తరచుగా పోషించే ద్వంద్వ పాత్రలను గుర్తించి, ఆర్.పి.ఎఫ్ కీలకమైన ప్రదేశాలలో క్రెచ్ సౌకర్యాలు మరియు ఫీడింగ్ గదులను ప్రవేశపెట్టింది

ముందున్న లక్ష్యాలు :

రియల్-టైమ్ పర్యవేక్షణ మరియు జోక్యాన్ని లక్ష్యంగా చేసుకుని ముఖ గుర్తింపు మరియు ప్రవర్తనా విశ్లేషణలతో కూడిన కృత్రిమ మేధస్సుతో నడిచే నిఘా వ్యవస్థలు, లైవ్ ట్రాకింగ్‌ను అందించే మొబైల్ భద్రతా అప్లికేషన్‌లు, ఆర్.పి.ఎఫ్ సిబ్బందితో ప్రత్యక్ష సంభాషణ మరియు తక్షణ హెచ్చరికలు మొదలైనవి ప్రయాణీకులకు తక్షణ సహాయాన్ని పొందేలా చేస్తాయి. సాంకేతికతను స్వీకరించడం ద్వారా, ఆర్.పి.ఎఫ్ తెలివైన, సురక్షితమైన మరియు మరింత సమగ్రమైన చలనశీలత పర్యావరణ వ్యవస్థను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ముగింపు

భద్రత మరియు సాధికారత అభివృద్ధి యొక్క మూలస్తంభాలుగా గుర్తించబడుతున్న యుగంలో, ఆర్.పి.ఎఫ్ లక్ష్యం , సానుభూతి మరియు చర్య యొక్క పరివర్తన శక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. ఇది కేవలం కదిలే ప్రయాణీకులకు సంబంధించినది కాదుబీ ఇది దేశాన్ని గౌరవం, సమానత్వం మరియు పురోగతి వైపు నడిపించడం. సురక్షితమైన మరియు మరింత సమ్మిళిత భవిష్యత్తు వైపు ప్రయాణం కేవలం ఒక గమ్యస్థానం కాదు – ఇది నిర్మాణంలో ఉన్న వారసత్వం.





## ఘనంగా వడ్డే ఓబన్న 218 వ జయంతి ఉత్సవాలు

ఎల్లారెడ్డి జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ లో శనివారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు వడ్డెర కులస్తుల ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



చిత్రపటానికి పూల మాల వేసి, జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు సంగమేశ్వర్, దుర్గన్న, అజయ్, బాల్ రాజ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషకర విషయమన్నారు. ముందు ముందు ఇలాంటి ఉత్సావాలు, వడ్డెర కులస్తుల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేయాలని, వడ్డెర కులస్తుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల నాయకులు లింగం, సాయికుమార్, పరంధాములు, ఎల్లన్న సాయిలు, నర్సింలు, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న ధైర్య సాహసాలు అనన్యసామాన్యం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 11:

జయంతి వేడుకల్లో వక్తలు స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని స్మరిస్తూ, అధికారికంగా జయంతిని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా



జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, ఆయా సంఘాల ప్రతినిధులు దండి వెంకట్, పి.వెంకటేష్, నగేష్, శంకర్, బుస్స ఆంజనేయులు, ఎం.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్తావారాలపై మోర్తాడ్ పోలీసు దాడి పలువురి పై కేసులు నమోదు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 11 :




నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ధర్మోరా, గాండ్లపేట్ గ్రామాల శివారులో పేకాట స్తావారాలపై మోర్తాడ్ ఎస్సై.విక్రమ్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు ధర్మోరా గ్రామ శివారులో 8 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 5930 రూపాయలు మరియు గాండ్లపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని వారి నుండి 77800 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై.బి.విక్రమ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరామర్శ..

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)జనవరి 11:

కమ్మర్ పల్లి మండల కేంద్రంలో స్థానిక సాక్షి రిపోర్టర్ బొడ్డు శంకర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర చైర్మన్ మానాల మోహన్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల రిపోర్టర్ శంకర్ వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన శంకర్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన బషీరాబాద్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తాజా మాజీ సర్పంచ్ సక్కారం అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ మృతి పట్ల కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, కిషన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్, నాయకులు ఊట్నూరి ప్రదీప్, సుంకేట శ్రీనివాస్, నిమ్మ రాజేంద్రప్రసాద్, రాములు నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల పోటీలో పాల్గొన్న మణికొండ బాల్ బాడ్మింటన్ సభ్యులు

మహేశ్వరం, జనవరి 11, (ప్రజా కలం)

స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా 12 జనవరి 2025 ఆదివారం రోజున జడ్పీహెచ్ స్కూల్ గట్టుప్పల్, నల్లగొండ జిల్లా ఆవరణలో లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ – గట్టుప్పల్ వారి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్లో జరుపు బడుతున్నాయని అందులో జిల్లాల వారీగా మొత్తంగా 16 జట్లు పాల్గొంటున్నాయనీ అందులో మణికొండ బాల్ బాడ్మింటన్ సభ్యులు కూడా పాల్గొంటున్నారని ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు తెలియ చేసినారు, అందుకు గాను కెప్టెన్ గా శ్రీనివాసరావు, జట్టు సభ్యులుగా రమేషు, గోపి, ప్రశాంత్, నవీన్, హసీం, సీతారామరాజు, హరినాద్ రెడ్డి, రామ్ రెడ్డి మరియు శశిధర్ లు పాల్గొంటున్నారని వారందరు సమయ పాలనతో కలసి కట్టుగా ఐక్యమత్యంగా ఆటాడి బహుమతి గెలుచుకునీ రావాలని వీ.ఆర్.4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు కోశాధికారి దిలీప్ కక్కడ్ మనసార కోరుకోవడం జరిగింది.

# నేడు స్వామి వివేకానంద 162వ జయంతి

### - "అమెరికా దేశపు ప్రియమైన సహెూదరులారా" అంటూ మాట్లాడి
### - భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మహనీయుడు...



ఎల్లారెడ్డి జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద. 1863 జనవరి 12న కలకత్తాలో ఆయన జన్మించారు. ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు. ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి. 19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత ఆయనది. ఆయన తన గురువు జ్ఞాపకార్థం రామకృష్ణ మఠం .. రామకృష్ణ మిషన్ స్థాపించారు. హిందూ తత్వచరిత్ర, భారతదేశ చరిత్రలతోనే భారతదేశాన్ని జాగృతి చేయడమే కాకుండా.. అమెరికా, ఇంగ్లాండ్ వంటి విదేశాలలో కూడా ఆయన ప్రసంగించారు. ఉపన్యాసాలు ఇచ్చి వాదనలు ద్వారా పరిచయం చేసిన మహెూన్నత వ్యక్తి వివేకానందుడు. అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. స్వామి వివేకానంద 125 ఏళ్ళ క్రితం చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో ఆయన చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ముందుగా రాసుకుని సిద్ధంగా ఉంచుకున్న ప్రసంగం కాదు అది. "అమెరికా దేశపు ప్రియమైన సహెూదరులారా" అంటూ స్వామి ప్రసంగం మొదలు పెట్టినపుడు మూడు నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లతో మహాసభ మారుమ్రోగిపోయింది. ఆంగ్లభాషలో స్వామి వివేకానందుని ప్రసంగానికి అమెరికా ప్రజానికం నీరాజనాలు పట్టింది. అంత గొప్ప ఉపన్యాసకుడైన స్వామి వివేకానందుడు ఎన్నోవ్యయప్రయాసలకు ఓర్చి అమెరికా చేరుకున్నారు. చికాగోలో ఆయన తొలి ప్రసంగం కూడా నేటికీ ప్రపంచం అంతా గుర్తుచేసుకునేదిగానే నిలిచి ఉంది. అదో అద్భుత సంఘటన. చికాగోలో సర్వమత సమ్మేళనానికి వేలాది మంది ప్రతినిధులు తరలివచ్చారు. అక్కడ భారతదేశం తరపున హాజరైన వారిలో స్వామి వివేకానంద ఒక్కరే పిన్న వయస్కుడు కావడం మరో విశేషం. రామకృష్ణ పరమహంస ఎక్కడా సొంత మతాన్ని ప్రకటించలేదు. అదే సిద్ధాంతాన్ని వివేకానందుడు అనుసరించాడు. తన బోధలతోనే యువతలో చైతన్యాన్ని నింపాడు. ఇనుప నరాలు, ఉక్కు కండరాలున్న వందమంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తాను అన్న మహా ద్రష్ట. ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉన్నదని 100 ఏళ్లకు పూర్వమే చాటిన దార్శనికత స్వామి వివేకానందునిది. స్వామి వివేకానంద 1863 జనవరి 12న కలకత్తాలో (ప్రస్తుతం కోల్‌కతా) జన్మించారు.

**ప్రజా కలం ప్రత్యేకం..**

స్వామి వివేకానంద చిన్ననాటి పేరు నరేంద్ర నాథ్ దత్. చిన్నతనం నుంచి ఆధ్యాత్మికతపై మక్కువ. 1881లో వివేకానంద రామకృష్ణ పరమహంసను కలుసుకున్నారు. ఆయన వివేకానందుని గురువు అయ్యారు. తన గురువు రామకృష్ణ ప్రభావంతో 25 ఏళ్ల వయసులో సన్యాసం తీసుకున్నారు. ఆ తరువాత ఆయన పేరు స్వామి వివేకానందగా మార్చుకున్నారు. రామకృష్ణ పరమహంస 1886లో మరణించారు. స్వామి వివేకానంద 1897లో కోల్‌కతాలో రామకృష్ణ మిషన్‌ను స్థాపించారు. ఒక ఏడాది తరువాత ఆయన గంగా నది ఒడ్డున బేలూరులో రామకృష్ణ మఠాన్ని స్థాపించారు. వివేకానంద తన 39వ ఏట 1902 జూలై 04న బేలూరు మఠంలో మరణించారు.

# సంక్రాంతి పండుగకు వెళ్లే ప్రజలు పోలీస్ శాఖ నిబంధనలు పాటించాలి

### - ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధు శర్మ



నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)జనవరి 11:

సంక్రాంతి పండగ సెలవులకు వెళ్లే ప్రజలు పోలీస్ శాఖ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ శనివారం తెలియజేశారు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులు ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలి. ఊరెళు తున్నామన్నా విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయొద్దు.డోర్స్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం వాడండి. గ్రామాలలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వండి. సి.సి కెమెరాలు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు చూసుకుంటు ఉండండి.అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతకటం, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. అట్టి వారిపై నిఘా ఏర్పాటు చేయించవలెనని తెలియజేశారు. ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది. ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు అపరిచితులు సమాచారం పేరుతో వస్తే నమ్మకండి.కాలనీల వారిగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. పోలీస్ శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి. లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోవాలని పలు సూచనలను తెలియజేశారు.

## హైందవ సోదరుల ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం ఏర్పాటు

గజ్వేల్:11 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ కోర్టు వద్ద మెయిన్ రోడ్డులో శనివారం హైందవ సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా



నిర్వహించి, లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, డాక్టర్ నరేష్ బాబు, మనోహర్ యాదవ్,మాట్లాడుతూ భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ లాల్ బహుదూర్ శాస్త్రి చిరస్మరణీయుడని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హైందవ సోదరుల ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ,కో ఆప్షన్ సభ్యులు, లాయర్లు , డాక్టర్లు,వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు,హైందవ సోదరులు,యువకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ జాయింట్ సెక్రటరీ తడక వెంకటేశం

భూదాన్ పోచంపల్లి, జనవరి 11,(ప్రజా కలం)



చేనేత కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర అభివృద్ధి కోసం చేనేత అభయహస్తం పథకానికి 168 కోట్లు కేటాయింపు నేతన్న పొదుపు కోసం 115 కోట్లు నేతన్న భద్రత కోసం 9 కోట్లు నేతన్న భరోసా పథకానికి 44 కోట్లు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ జాయింట్ సెక్రటరీ తడక వెంకటేశం, చింతకింది దామోదర్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సంక్రాంతి సంబరాలు నిర్వహించిన జిల్లల్ గూడ సిల్వర్ డ్రాప్ హైస్కూల్

### సిల్వర్ డ్రాప్ హైస్కూల్ అధినేత జయ శ్రీనివాస్ రావు

మహేశ్వరం, జనవరి 11, (ప్రజా కలం)

సంక్రాంతి పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం జిల్లల్ గూడ సిల్వర్ డ్రాప్ హైస్కూల్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించారు గెలిచిన విద్యార్థులకు మొదటి బహుమతి రెండో బహుమతులు అందజేశారు మొదటి బహుమతి భవాని కావేరి 9వ తరగతి రెండో బహుమతి శివ బిందు ప్రణవి 8వ తరగతి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిల్వర్ డ్రాప్ హైస్కూల్ అధినేత జయ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు మన సాంస్కృతి భాగమైన పండుగలు వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడం చాలా ముఖ్యం అవసరమని ఆయన అన్నారు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు హెచ్ఎంటి శ్రీనివాసరావు కోఆర్డినేటర్ ఎం ప్రశాంత్ ప్రిన్సిపాల్ శ్రీ ధనలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మైసిగండి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్

కడ్తాల్, జనవరి 11,(ప్రజా కలం)

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామపంచాయతీలో (ఎంపీఎల్ 5) మైసిగండి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామీణ యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టోర్నమెంట్ నిర్వాహకులు విజయవంతంగా టోర్నమెంట్ను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోహార్ లాల్, హీరాసింగ్ నాయక్ మాజీ సర్పంచ్,తులసిరామ్ నాయక్ శేఖర్ గౌడ్ రాందాస్ రెడ్డి నాయక్ తులసిరామ్ స్టాలిన్ కిషన్ ,అమ్రు నాయక్, రాజా,రమేష్ మల్లేష్, చిన్న,సాయి కళ్యాణ్ క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# స్వాతంత్ర్య సమర యోధుడు వీరుడు వడ్డె ఓబన్న

## వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్

ఇబ్రహీంపట్నం,జనవరి11(ప్రజా కలం )

తుర్క యాంజాల్ మున్సిపల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద వడ్డెర వృత్తిదారుల సంఘం తుర్కయాంజాల్ అధ్యక్షులు నర్ర పాండు ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న 218 వ జయంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై మాట్లాడు తూ..వడ్డె ఓబన్న స్వాతంత్ర్య సమర యోధుడు అని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంపై గెరిల్లా పోరాటం చేశారని అన్నారు.అప్పటి పాలడు అయినటువంటి ఉయ్యాలవాడ నర్సింహ్మారెడ్డి కి సర్వసైనాధ్యక్షుడు పని చేశారని అన్నారు. బ్రిటిషు ప్రభుత్వం రాయలసీమ పాంత్రంలో కరువు పరిస్థితుల ఏర్పడ్డ గానీ పన్నులు కట్టాలని ప్రజలను ఇబ్బందులు పెడుతుంటే వడ్డె ఓబన్న ప్రజలను కూడ గట్టి పోరాటం చేశారని అన్నారు.నేటి వడ్డె ఓబన్న ఆశయాలను ముందుకు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్,గండికోట సత్యం, దేరంగుల వినయ్ సాగర్, వేముల వాసు, ఇరగ దిండ్ల హరీష్, ఓర్సు శీను, బోదాసు గిరి, వరికుప్పల నవీన్, బొంత విష్ణు, వరికుప్పల వెంకటేష్, వరికుప్పల నాగేష్, ఇరుగదిండ్ల నరసింహ, తన్నీరు కృష్ణ, రమేష్, ఓర్సు శ్రీనివాస్, వరికుప్పల గణేష్, వరికుప్పల ముత్యాలు, వరికుప్పల చిరంజీవి, నర్ర శ్రీధర్, భయముత్క శ్రీనివాస్, గోగుల శ్రీను,వేముల మల్లేష్, ఇరగ దిండ్ల జానీ, తదితరులు పాల్గొన్నారు.




## ఆట పాటలతో మానసిక ఒత్తిడి దూరం

అబ్దుల్లాపూర్ మెట్ ,జనవరి10(ప్రజా కలం ):

మనిషికి మానసిక ఒత్తిడి పోవాలంటే విరామం, ఆట పాటలు ఎంతో మేలు చేస్తాయని అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత అవినాష్ అన్నారు. ఈ సందర్భంగా నాగోల్ శుభం కన్వెన్షన్ లో శుక్రవారం అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవినాష్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత అవినాష్ పాల్గొన్నారు. ఈ ఫ్యామిలీ డే అత్యంత ఉత్సాహంతో అవినాష్ గ్రూప్ ఆఫ్ 11 బ్రాంచ్ల సిబ్బంది పాల్గొని ఆటపాటలతో అలరించారు. సుమారుగా 800 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం వినోద భరితంగా ఆటపాటలతో సాగింది. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కూడా ఉత్సాహంగా డాన్సులు వేశారు.

## 'మానవత్వాన్ని చాటుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా'

### - రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలింపు





ఎల్లారెడ్డి జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి దగ్గరుండి ఆసుపత్రికి పంపించారు. అంతేగాక పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ డిల్లేష్ తో మాట్లాడి సదరు వ్యక్తి యోగ క్షేమలు తెలుసుకొని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే క్షతగాత్రులకు చికిత్స నిమిత్తం అవసరమైతే ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకువెళ్లి ఎల్ఓసిని ఇప్పించేందుకు ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు. తీవ్రంగా గాయపడిన హాజీపూర్ గ్రామానికి చెందిన ఎరుకల సాయిలును, అతడి బామ్మర్దిని మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారులకు సన్మానం

ఇబ్రహీంపట్నం/జనవరి11(ప్రజా కలం )

హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముందు ఢిల్లీలోని ప్రధాని కార్యాలయంలో ఒగ్గు కళా ప్రదర్శన చేసిన బాల ఒగ్గు కళాకారులను జనగామ ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జనగామ జిల్లా ఒగ్గు కళాకారుల సంఘం క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య తో కలిసి భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొని బాల ఒగ్గు కళాకారులను అభినందించారు.



# ప్రజా సమస్యలను వెలికితీయడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయి...

### - ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలే వారధి - పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివి
### - ప్రజా కలం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు

ఎల్లారెడ్డి జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి : ప్రజా సమస్యలను వెలికి తీయడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. శనివారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం లో ప్రజా కలం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో జర్నలిస్టుల విలువ వెలకట్ట లేనిదని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యలను వార్తల రూపంలో పత్రికల్లో



ప్రచురించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే జర్నలిస్టులు ప్రశంసనీయులు అన్నారు. సమాజంలో నిత్యం జరిగే సంఘటనలు వార్తల రూపంలో ప్రచురిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తూ ముందుకు వెళ్లడమే జర్నలిజం నైజం అన్నారు.

సమాజాభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడే జర్నలిస్టులకు ప్రజలందరూ విలువనిచ్చి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బొజ్జ మహేష్, ప్రజా కలం దినపత్రిక ఎల్లారెడ్డి ఆర్ సి రిపోర్టర్ గోనె శ్రీకాంత్, సీనియర్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ యశ్వంత్ రావు, పోలీసు సిబ్బంది ప్రేమ్ సింగ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం




కూకట్ పల్లి, జనవరి 11, ప్రజా కలం ప్రతినిధి:

వివేకానంద నగర్ కాలనీలోని భాష్యం స్కూల్ లో శనివారం రహదారి భద్రత మాసోత్సవాలు 2025 జ్ఞాపకార్థం "బీ ఎ రోడ్ సేఫ్టీ హీరో" అనే థీమ్తో ఆకర్షణీయమైన, విద్యాపరమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన రహదారి భద్రతా పద్ధతుల గురించి చెబుతూ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఆకర్షణీయమైన రంగస్థల నాటకం. ఈ నాటకం ప్రయాణంలో ముఖ్యంగా పాఠశాల బస్సులు ఎక్కేటప్పుడు ౦ దిగేటప్పుడు జాగ్రత్తగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను వివరించింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి యూనిట్ ఎంవీఐ శ్రీనుబాబు, ఇంటర్కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫెడరేషన్ సీఈఓ సముద్రాల కిరణ్, డైరెక్టర్ విజయ్ వర్ధన్ కుడారి, మారుతీ సుజుకీ డ్రైవింగ్ స్కూల్కు చెందిన సాయి కుమార్తో పాటు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి సహా పలువురు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. తెలంగాణ రోడ్డు రవాణా అథారిటీ కూకట్పల్లి యూనిట్ మార్గదర్శకాలతో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంవీఐ శ్రీనుబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో "ప్రతి సంవత్సరం, ప్రపంచవ్యాప్తంగా 13 లక్షల పైచిలుకు మంది ప్రజలు రోడ్లపై తమ ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. "ఒక్క భారతదేశంలోనే, రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు 1,70,000 మరణాలు సంభవిస్తున్నాయి, ఇది మరణాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా మారింది. తెలంగాణలో, గణాంకాలు బాధాకరంగా ఉన్నాయి, గణనీయమైన సంఖ్యలో యువకులు ప్రాణాలు కోల్పోయారు. మనకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. పిల్లలు రోడ్డుపై ఉన్నప్పుడు సురక్షితమైన అభ్యాసాల గురించి తెలుసుకోవాలని, వారు మన సమాజానికి భవిష్యత్తు." రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ కచ్చితంగా తీసుకోవాలని, స్నేహితులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫెడరేషన్ యొక్క సిఈఓ సముద్రాల కిరణ్ ఉద్వేగభరితమైన విజ్ఞప్తిని చేశారు. "రహదారి భద్రత కేవలం ట్రాఫిక్ నిబంధనలను పాటించడమే కాదు, ప్రాణాలను రక్షించడం. రోడ్లపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా, చురుగ్గా ఉండేలా మన పిల్లలకు నేర్పించాలి. రెండు వైపులా చూడటం దాటడానికి ముందు పాదచారుల జీబ్రా క్రాసింగ్లను ఉపయోగించడం వంటి సాధారణ చర్యలు ప్రపంచాన్ని మార్చగలవు." "మన రహదారులను సురక్షితంగా ఉండేలా చూసుకోవడం మనందరి బాధ్యత. కలిసికట్టుగా ప్రయత్నం చేయడం ద్వారా ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చు, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని ఆయన పేర్కొన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ సురక్షిత సంస్కృతిని పెంపొందించడంలో విద్య పాత్ర ఎంతగానో ఉంటుందని అన్నారు. "భాష్యం స్కూల్లో, భద్రతకు ప్రాధాన్యతనిచ్చే బాధ్యతా యుతమైన పౌరులను పెంపొందించడంలో మేము విశ్వసిస్తున్నాము" అని ఆమె చెప్పారు. "మన విద్యార్థులు కేవలం అభ్యాసకులే కాదు మార్పుకు రాయబారులు కూడా. ఈరోజు వారు ప్రదర్శించిన రంగస్థల నాటకం రోడ్డు భద్రతపై వారికి ఉన్న అవగాహనకు నిదర్శనం. మన పిల్లలలో ఈ విలువలను పెంపొందించడం విద్యావేత్తలు, తల్లిదండ్రులుగా మన కర్తవ్యం." పాఠశాలలో నేర్చుకున్న పాఠాలను పటిష్టం చేస్తూ రోడ్డు భద్రత గురించి ఇంట్లో, స్నేహితులతో చర్చించాలని ఆమె ప్రోత్సహించారు. ప్రసంగాల తర్వాత, మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ నుండి రియాజ్, ట్రాఫిక్ సిగ్నల్లను అర్థం చేసుకోవడం, రోడ్లపై సురక్షితమైన ప్రవర్తన యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సమాచారాత్మక పవర్పాయింట్ ప్రదర్శనను అందించారు. అతని ఆకర్షణీయమైన విజువల్స్ కీలక సందేశాలను బలోపేతం చేయడంలో సహాయపడ్డాయి. కార్యక్రమం ముగియడంతో ఎంవీఐ శ్రీనుబాబు ఆధ్వర్యంలో హాజరైన వారందరికీ రోడ్డు భద్రతా విధానాలకు కట్టుబడి ఉంటామని హృదయపూర్వక ప్రతిజ్ఞ చేశారు. 9వ తరగతి విద్యార్థినులు అంజలి, హనీషా, దృతలక్ష్మి, హర్షిత్, శ్రీరామ్, రాకేష్, అనుదీప్, శ్రీకర్లను ముఖ్య అతిథులు అభినందిం చారు.రంగస్థల నాటకంలో వారి అత్యుత్తమ నటనకు సంబంధించి, వారి టీచర్, బయాలజీ ఫ్యాకల్టీ జ్యోత్స్న కల్లా అందించిన కృషి, మార్గదర్శకత్వాన్ని అభినందించారు. భాష్యం స్కూల్ యొక్క ఈ చొరవ రహదారి భద్రత విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన సమిష్టి కృషిని గుర్తు చేస్తుంది.

# వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న-వరికుప్పల సుధాకర్

ఇబ్రహీంపట్నం/ జనవరి11(ప్రజా కలం )

నరసింహ్మా రెడ్డి ప్రధాన అనుచరుడు వడ్డెర జాతి ముద్దు బిడ్డ వడ్డే ఓబన్న 218 వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా చేపడుతున్న జయంతి కార్యక్రమములో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయములో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాన్ని అధికారులు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో వడ్డెర కుల సంఘము నాయకులు బంధు మిత్రులు బీ.సీ వెల్ఫేర్ అధికారులు తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వడ్డెర జాతి ముద్దు బిడ్డ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ.. నాడు మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారితో పోరులో భాగంగా వడ్డె ఓబన్న పాత్ర చాల కీలకమని బ్రిటిష్ వారితో వీరోచిత పోరాటం చేసాడని పేద ప్రజల పక్షాన నిలబడి వారికీ ఉద్యమ స్ఫూర్తిని నింపి దర్యాన్ని చెప్పేవాడని కొనియాడుతూ ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధుడు ధీరుడు అయినా వడ్డె ఓబన్నా




వారి జయంతి కార్యక్రమం ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిముగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రభుత్వ అధికారులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లపుడు పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటు పడుతూ వెనుకబడిన కులాల సంక్షేమానికి కృషిచేస్తూ వారికి ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగనతో వెనుకబడిన బీసీ కులాల అందరికి న్యాయం చేకూరుతున్నదని అన్నారు.

వడ్డెర కుల బంధువులు కూడా అందరూ ఐక్యంగా ఉండాలని వడ్డెర కుల హక్కుల సాధనకు తన వంతుగా బాధ్యాతను నిర్వహిస్తూ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కుల నాయకులతో కలసి హక్కుల సాధనలో బాగస్వామ్యుడని అయ్యి కుల అభివృద్ధి కి తన తోడ్పాటునందిస్తానని తెలిపారు.అదేవిధంగా ఎంత కష్టపడి అయినా సరే పిల్లలకు మంచి విద్యను అందజేయాలని పిల్లలను పనులకు పంపవద్దని సూచించారు.విద్య తోనే మంచి జరుగుతుందని అన్ని రంగాలలో మనము ఎదగలాని కోరారు.ప్రభుత్వం వడ్డే . ఓబన్న చరిత్రను పాఠ్య పుస్తకాలలో పెట్టాలని మరియు హైదరాబాద్ ట్యాంకుబండ్ పైన వడ్డె ఓబన్న విగ్రహాన్ని ప్రతిస్టేపించాలని ప్రభుత్వనికి తన విఘ్నప్తి చేసారు.ఈయొక్క కార్యక్రమము లో రంగారెడ్డి జిల్లా బి.సి డెవలప్మెంట్ అధికారులు కేశరామ్ , మాధవరెడ్డి పల్లపు రమేష్, వడ్డెర సంఘము నాయకులు .. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్,,రాష్ట్ర ఉపాధ్యక్షులు ,,వరికుప్పల శ్రీశైలం,ఓర్సు శ్రీనివాస్, ,కుమార్,రాష్ట్ర కార్యదర్శి ,పల్లపు . విగ్నేష్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ,,దేరంగుల రూప మహేశ్వరి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ,దండుగుల వెంకటరమణ,వరికుప్పల తిరుమలేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ,దండుగుల దేవేందర్,జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్ ,రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు ,,దేరంగుల జ్యోతి,,వడ్డెర సంఘం నాయకులు,మంజుల నాగేష్, గండికోట యాదయ్య, పందిగొట్టి ఎల్లయ్య ,,ఆలకుంట హనుమంతు, , బోసు రవి, నర్ర పాండు, బోదాసు కృష్ణ, రమణ మరియు తదితర నాయకులూ వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు .

# క్రీడలతోనే మానసికోల్లాసం సాధ్యం

### హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కీ కృష్ణంరాజు

ఇబ్రహీంపట్నం/జనవరి 11, (ప్రజా కలం )

క్రీడలతోనే మానసికోల్లాసం సాధ్యమవుతుందని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కీ కృష్ణంరాజు తెలిపారు. శనివారం యాచారం మండల పరిధిలోని గ్రీన్ ఫార్మ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కుర్మిద్ద గ్రామంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంటును క్రీడాకారులు, నిర్వాహకులు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడల్లో ఎక్కువ ప్రావీణ్యం చూపడం వల్ల శారీరిక దారుడ్యం పెరుగుతుందన్నారు. విద్యతోపాటు క్రీడల్లో కూడా యువత భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి సంక్రాంతి పండగల సందర్భంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. యువత మంచి మార్గంలో నడవాలని కోరారు. యువతకు అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి, నీలం శ్రీకాంత్, నీలం రవి, జోసఫ్, గోరేటి కుమార్, పంది అంజి, పంతం మధు యాదవ్, గ్రామ క్రీడాకారులు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ కళాకారులకు ఉపాధి కల్పిస్తాం:మంత్రి జూపల్లి కృష్ణారావు

## కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుంది: టి యస్ యస్ చైర్మన్ :వెన్నెల గద్దర్




**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో గోస పడుతున్న నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పుడున్న సాంస్కృత సారధి పరిధి విస్తృతం చేసి అందరికీ న్యాయం జరిగేల చూస్తానని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు, రవీంద్ర భారతి వేదికగా విధ్వంస జీవన విధానం - సాంస్కృతిక చైతన్యం అనే సదస్సును పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ..., తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి గోసపడ్డ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు, త్వరలో ఒక కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా సూచనలు తీసుకొని ఉద్యోగాలు వచ్చేలా చేస్తానని ఆయన చెప్పారు. కళాకారుల ఉపాధి కోసం ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని హామీ ఇచ్చారు, ప్రపంచ చరిత్రలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో ఖ్యాతి ఉందని, తెలంగాణ ఉద్యమం గొప్ప త్యాగధనుల ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కవులు కళాకారులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాలదన్నారు. త్వరలో కళాకారుల గురించి ప్రభుత్వంతో చర్చించి సానుకూల స్పందన వచ్చేలా చేస్తానని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు, ఓయూ జేఏసీ నేత కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ... నిరుద్యోగ కళాకారులు ఉద్యోగాలు కావాలని కోరటం ప్రజాస్వామిక హక్కుని, నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున 720 మంది లిస్టును ప్రభుత్వానికి పంపించడం జరిగిందని వారికి ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని మంత్రిని కోరారు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు,

కవి రచయిత ఉద్యమ నేత నేర్నాల కిషోర్ మాట్లాడుతూ... గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా నిరుద్యోగులకు అన్యాయం చేసిందని ఇగో అగో అని ఆశ చూపిస్తూ వారి జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు మాట్లాడుతూ...గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి పాటనై ఆటనై జీవిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీకి తప్ప ఏ పార్టీకి పాట పాడలేదని, కళాకారుల జీవన స్థితిగతుల గురించి మంత్రికి విన్నవించారు, ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేతలు అనుమోజు వెంకటేష్, నకరికంటి కిరణ్, వివిధ ప్రజా సంఘాల నేతలు కవులు రచయితలు గజవెల్లి ప్రతాప్, పందిరి సైదులు, నకరికంటి చిరంజీవి, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి, గ్యార యాకయ్య, సందమల్ల నరేష్, మట్టెడ కవిత, వరంగల్ రవి, పుష్ప, నర్మదా, శారద, శ్రీనివాస్ యాదవ్, పెన్నింటి దాసు, బాలు, సలీం, పుష్పలత, హైమద్, చిట్టిబాబు, సంపత్, పాట మహేష్, రాజశ్రీ, మెదక్ సత్తన్న, గోనెల సమ్మయ్య, ఎర్రవల్లి శ్రీనివాస్, ప్రసాద్, ఖమ్మం ఫక్రుద్దీన్, వెంకటేశ్వరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## చింతల్ బి.పి.ఎస్. ఒలింపియాడ్ పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బి. పి. ఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో శనివారం టీ. వీ. ఆర్ విద్యాసంస్థల చైర్మన్ టీ. వీఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గంగిరెద్దుల వారు ఊరేగింపుగా విచ్చేయటంతో పాఠశాల ఆవరణంతా సంక్రాంతి పండుగ వాతావరణం సంతరించుకుంది. ఇందులో భాగంగా చిన్నారులు సంప్రదాయ, హరిదాసుల వస్త్రధారణలో విచ్చేసి సందడి చేశారు. అనంతరం భోగిమంటలు , భోగిపండ్లు , పతంగులు చిన్నారుల ఆట పాటలతో కనువిందు చేశారు. ఆయన మాట్లాడుతూ.... ఇప్పటి నుంచే మన పండుగలు , సంస్కృతి , సంప్రదాయాల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. విద్యార్థి దశ నుండే పిల్లలకు సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో వాళ్ళే ఇతరులకు నేర్పే విధంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## సాయిబాబా నగర్ సామాజిక భవనం ప్రారంభం

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్, కృషి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సామాజిక భవనం పనులను కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 లక్షల రూపాయలతో సామాజిక భవనం నిర్మించడం సంతోషంగా ఉందని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి తన వంతు శ్రాయశక్తుల కృషి ఉంటుందని వివరించారు. బస్తీల్లో నెలకొన్న సమస్యలను త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కృషి కాలనీ అసోసియేషన్ సభ్యులు, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

## - మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మెన్ హనుమంతరావు



అడ్డగూడూరు/జనవరి 11 ప్రజాకలం (ప్రతినిధి)

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్పవరం లాంటిదని అడ్డగూడూరు మాజీ సింగిల్ విండో చైర్మెన్ చిత్తలూరి హనుమంతరావు అన్నారు. అడ్డగూడూరు మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన శీల అయిలమల్లుకు మంజూరైన 37 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు అందజేశారు. ఇటీవల యాక్సిడెంట్ల గాయపడిన బాధితుడు శీల ఐలమల్లు మాట్లాడుతూ నన్ను ఆదుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ పీ.ఎ.సి.ఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావుకు మరియు కాంగ్రెస్ అధ్యక్షునికి కాంగ్రెస్ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమనారాయణ, చిత్తలూరి అర్వపల్లి,ఖమ్మంపాటి ఐలయ్య,శీలం మల్లయ్య, దర్శనాల యాదగిరి,కూటికంటి సోమయ్య చిత్తలూరి లింగయ్య, దర్శనాల,నాగయ్య శీల ఆవులేను,చిత్తలూరి సుధాకర్, చిత్తలూరి సోమ నరసయ్య, కూటికంటి రమేష్ ,చిత్తలూరి అశోక్, శీల లింగమలు శీల కృష్ణమూర్తి,చిత్తలూరి సైదులు, చిత్తలూరి రాము కొడారి ఉపేందర్, చిత్తలూరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంక్షేమ పథకాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**భూదాన్ పోచంపల్లి: జనవరి 11,(ప్రజా కలం ప్రతినిధి)**

సమగ్ర అభివృద్ధి కోసం చేనేత అభయహస్తం పథకానికి 168 కోట్లు కేటాయింపునేతన్న పొదుపు కోసం 115 కోట్లు నేతన్న భద్రత కోసం 9 కోట్లు నేతన్న భరోసా పథకానికి 44 కోట్లు కేటాయించిన సందర్భంగాపురపాలక కేంద్రంలోని చేనేత కార్మిక సంగం ఆధ్వర్యంలో గౌరవ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి మరియు చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య కి ధన్యవాదాలు



తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగినది . కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తడక రమేష్, టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు కౌన్సిలర్ భోగభానుమతి, కార్మిక సంఘం డైరెక్టర్లు ,చేనేత కార్మికులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వలిగొండ జనవరి 11 ప్రజాకలం:టీవీఎస్ మోటార్ సైకిల్ ను కారు ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన ఘటన



ఆక్కంపల్లి స్టేజి వద్ద చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన నారి మల్లయ్యను ఆక్కంపల్లి స్టేజి వద్ద భువనగిరి నుండి చిట్యాల వైపు వెళ్తున్న కారు అతివేగతో,టీవీఎస్ మోటార్ సైకిల్ ను వెనుక నుండి ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు.మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు..

## పీజేఆర్ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీ



కూకట్ పల్లి, జనవరి 11, ప్రజా కలం ప్రతినిధి:

కె పి హెచ్ బి కల్చరల్ వెల్ఫేర్ మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పీజేర్ ముగ్గుల పోటీ కార్యక్రమం శేరి మమతా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ఈ ముగ్గుల పోటీ కార్యక్రమం లో మహిళలు సంతోషంగా పాల్గొని వారి వారి ఆలోచనల అనుగుణంగా వివిధ రకాల ముగ్గులు వేసి అలరించారు. అందులో ఒకటి నుంచి ఆరు వరకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రేష్మ, లక్ష్మి, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణింద్ర కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాంతినికేతన్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**భూదాన్ పోచంపల్లి :జనవరి 11,(ప్రజా కలం ప్రతినిధి)**

మున్సిపల్ పట్టణ కేంద్రంలోశాంతినికేతన్ స్కూల్లో శనివారం తెలుగు ప్రజల సంస్కృతిలో సంప్రదాయమైన సంక్రాంతి పండుగ వేడుకలో భాగంగా భోగి పండుగ బొబ్బమ్మలు భోగి మంటలు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు సంక్రాంతి ప్రత్యేకంగా హరిదాసు వేషాదంలో చిన్నారులు వేషాదరణ పలువురిని ఆకట్టుకున్నాయి విద్యార్థులు గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా ఇంటి నిర్మాణం గంగిరెద్దు బొబ్బమ్మలు భోగి మంటలు ముగ్గులు ఆకర్షణంగా నిలిచాయి గాలిపటాలు ఎగురవేశారు పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలని చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని విద్యార్థుల భవిష్యత్తు బడిలోనే ఉంటుందని ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు . ప్రతిభ కనబరిచిన.విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు సిహెచ్ సుధా ,కే లలిత ,సంధ్య ,రవళి శారద రమ్య, అనూష ,కేత , విద్యార్థులు పాల్గొన్నారు.




## డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

**మల్కాజిగిరి,జనవరి11,(ప్రజా కలం ప్రతినిధి)**

139 డివిజన్ దుర్గా నగర్ కాలనీలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ ప్రేమ్ కుమార్ పర్యటించారు. ముఖ్యంగా కాలనీలో నాలా వద్ద రోడ్డు నిర్మాణం,విద్యుత్ స్తంభాలు,మంచినీరు సరఫరా విషయంలో ఇబ్బందులు పాడైపోయిన బోర్ ను రిపేర్ చేయాలని తదితర సమస్యలు కార్పొరేటర్ దృష్టికి కాలనీ వాసులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దుర్గా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింహారెడ్డి ,జనరల్ సెక్రెటరీ వీరాచారి,విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ గోపాల్,స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యమూర్తి బ్రహ్మయ్య, కిషోర్,కాలనీ ప్రతినిధులు దుర్గాప్రసాద్,శంకర్, ద్రోణాచారి,సూర్యప్రసాద్, లక్ష్మయ్య,కృష్ణ ,యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బైక్ పై నుండి రోడ్డు పక్కన పడి ఒకరి మృతి



ఎల్లారెడ్డి జనవరి 11 ప్రజా కలం ప్రతినిధి : ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటన కు సంబంధించి స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామ శివారులోని రామలింగం భావి మూలమలుపు వద్ద నిజాంసాగర్ మండలం గోర్గల్ గ్రామానికి చెందిన వీరని కాశయ్య (40) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు. మృతుడు కాశయ్య ఎల్లారెడ్డి పట్టణంలోని నాగేశ్వరరావు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తమ గ్రామానికి చెందిన వ్యక్తిని పరామర్శించేందుకు తన బైక్ పై శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గమధ్యలో తిమ్మారెడ్డి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి మట్టి కుప్పలపై నుంచి కిందపడి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం అటువైపుగా వెళు_న్న పలువురు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ జనవరి 11 ప్రజాకలం:మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గంగదారి ముత్యాలు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు శనివారం పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఐదువేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి కృష్ణ, బొడిగే లింగస్వామి,బొడ్డుపల్లి వెంకటేష్,కలిమెర సుదర్శన్, గంధమల్ల వెంకటేష్,బొడిగే మహేందర్,గోపగోని నవీన్, గంగాదారి నరసింహ, చంద్రయ్య,ఆశయ, శ్రీరాములు, సందీప్,యాదయ్య,శీను, యాదయ్య,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా పనిచేస్తున్న ప్రజాకలం: జి సురేష్ రెడ్డి



**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ :** ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వ్రాస్తు పనిచేస్తున్న ప్రజాకలం దినపత్రిక మరింత ప్రజల మన్ననలు పొందాలని సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం సూరారం డివిజన్లో టిఎస్ఐసి కాలనీలోని ఆయన కార్యాలయంలో ప్రజాకలం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న ప్రజా కలం దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. నేటి పోటి ప్రపంచంలో దినపత్రిక వార్తల కవరేజీ సమస్యలే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. దినదిరా అభివృద్ధి చెందుతూ ప్రజల మన్ననలు పొందాలని వివరించారు. పాఠకులకు శ్రేయోభిలాషులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాకలం రాసే కథనాలే పత్రికకు బలమని అందుకోసం సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రజాకలం కుత్బుల్లాపూర్ ఇన్చార్జి గడ్డమీది అశోక్, యువ నాయకులు బిఆర్ఎస్ నాయకులు జహంగీర్, చెన్నారావు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న ప్రజా కలం మరింత అభివృద్ధి చెందాలి: కే జగన్

**ప్రజాకలం/ జగద్గిరిగుట్ట:** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న ప్రజా కలం దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ పేర్కొన్నారు. శనివారం గాజులరామారం సర్కిల్ పరిధి జగద్గిరిగుట్ట డివిజన్ లోని మగ్దుం నగర్లో ప్రజాకలం దినపత్రిక



కాలమానిని ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...మీడియా అనేది ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచి నిజాన్ని నిర్భయంగా ప్రచురించాలన్నారు. ప్రజా కలం పత్రిక ప్రజలకు వారధిగా నిలుస్తున్న పత్రిక అన్నారు. ప్రజాకలం పత్రిక ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజల పక్షాన పోరాడే ప్రజాకలం దినపత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్న ప్రజాకలం యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ప్రజల సమస్యలను అనునిత్యం వెలికితీస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజాకలం కుత్బుల్లాపూర్ ఇన్చార్జి గడ్డమీది అశోక్, యువ నాయకులు కొలుకుల జైహింద్, జర్నలిస్టు అంగూర్ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సంక్రాంతి సంబరాలు.

మల్కాజిగిరి,జనవరి11,(ప్రజా కలం ప్రతినిధి)

సంక్రాంతి పండుగ మరియు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సెరినిటి ఉన్నత పాఠశాల నాగారంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సాంపదాయాలను ప్రతి బింబిస్తాయని తెలిపారు. విద్యార్థులలో పండుగల పట్ల అవగాహన కలగాలని ప్రతి పండుగను స్కూల్ నందు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు డూడూ బసవన్న లగా, హరిదాసులగా,స్వామి వివేకానంద వేషదారణలతో, గాలిపటాలు ఎగరేస్తు సందడి సందడిగా గడిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

### - దాడిని ఖండించిన కేటీఆర్ హరీష్ రావు





**భువనగిరి / వలిగొండ జనవరి 11 ప్రజాకలం:** జిల్లా రాజకీయాల్లో రాజకీయం వేడెక్కింది. శనివారం బీఆర్ఎస్,కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయంపై ఎన్ఎస్ యూఐ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు.సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత కంచర్ల వ్యాఖ్యలకు నిరసనగా ఎన్ ఎస్ యుఐ కార్యకర్తలు దాడికి దిగారు.కార్యకర్తల దాడిలో ఫర్నీచర్ ధ్వంసమైంది.శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కంచర్ల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు మండిపడుతున్నారు.సీఎం పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు.దీంతో పోలీసులు అక్కడికి చేసుకొని కాంగ్రెస్ శ్రేణులను చెదరగొట్టారు.అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.

బీఆర్ఎస్ ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు కార్యాలయానికి భారీగా చేరుకొని కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడిస్తామంటున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో భువనగిరి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళనకు దిగారు.

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీష్ రావు

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపైన కాంగ్రెస్ శ్రేణుల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావులు తీవ్రంగా ఖండించారు.ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చెలాయిస్తున్నారని, మండిపడ్డారు.జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక,కాంగ్రెస్ పార్టీ గుండాలను పంపి దాడులు చేయించడం, అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు.





# తెరమీదికి రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ

### - సంక్రాంతి పండగా కలిసొచ్చే మంత్రి ఎవ్వరో ?
### - కాంగ్రెస్ నేతల్లో ఉత్కంఠ
### - రాష్ట్రానికి రాహుల్,ఖర్గే రాక ప్రధాన కారణం



**హైదరాబాద్, జనవరి 11 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణరాష్ట్రంలో బ్యాబినెట్ విస్తరణ మరోసారి తెరమీదికి వచ్చింది. దీనితో కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవులు ఆశిస్తున్న నేతల్లో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు క్యాబినెట్ విస్తరణ చేస్తామని చెప్పినా అమలుకు మాత్రం నోచుకోలేదు.కానీ తాజాగా రాష్ట్ర రాజకీయాల్లో వేడి పెరగడంతో తాజాగా క్యాబినెట్ విస్తరణ తప్పదని వార్తలు వినిపిస్తున్నాయి.దీనితో మంత్రి పదవులను ఆశిస్తున్న నేతలు చరుకుగా పావులు గదుపుతున్నారు. మరోవైపు ఈనెల 27న కాంగ్రెస్ ఛీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తారని తెలిసిన ఆయా నేతలు వారిని కలిసి క్యాబినెట్ విస్తరణ అంశాన్ని లేవనెత్తే అవకాశం కనిపిస్తుంది.వారి నుండి ఎటువంటి స్పందన లభిస్తుంది అనేది ఆయా నేతలకు, క్యాబినెట్ విస్తరణ చేస్తారా? లేదా? అన్ని అంశం పై క్లారిటీ రానుంది. ఈసారి క్యాబినెట్ విస్తరణ చేసి నేతలకు న్యాయం చేస్తారా? లేదా? అన్నది మాత్రం తేలేందుకు కాస్త సమయం తప్పదు. తెలంగాణకు రాహుల్, ఖర్గే తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ఛీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వస్తున్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంవిధాన్ బచావో కార్యక్రమంలో వారు ఇరువురు పాల్గొంటారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది.అందులో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ అనే పేరుతో పలు కార్యక్రమాలను కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది.రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తెలంగాణకు రావడంతో తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కొత్తగా మంత్రులుగా ఎవరెవరికీ అవకాశాలు ఇవ్వాలనే అంశం పై చర్చ జరుగనుందని కాంగ్రెస్ పార్టీ నేతల్లో చర్చసాగుతోంది.ఇదే అంశం పై పలువురు నేతలు మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు ప్రకటనలు చేశారు,చేస్తున్నారు. కొద్ది మంది నేతల మధ్య తీవ్రంగా పోటీ ఇంది, అందులో భాగంగా తాము మంత్రులం అంటే తాము మంత్రులం అని వారికి వారే ప్రకటించుకుంటున్నారు. మరి క్యాబినెట్ విస్తరణ చేస్తారా?లేదా ? చేస్తే ఎవరికి అవకాశం లభిస్తుంది అనే ప్రశ్న మాత్రం ఆ నేతలను వెంటాడుతోంది. సంక్రాంతి పండగ సందర్భంగా ఏనేత ఇంటిలో మంత్రి పదవి అనే సంబరాలు జరుగుతాయో వేచి చూస్తేగాని తెలియదు.

# రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు పై కీలక ప్రకటన

### కలెక్టర్ లతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష,ఆదేశాలు జారీ



**హైదరాబాద్, జనవరి 11 (ప్రజాకలం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకుంది. కానీ ఇచ్చిన హామీల్లో కొన్ని పూర్తి చేసినా మరి కొన్ని మాత్రం ఎప్పుడు అమలు చేస్తారో అన్న ప్రశ్న ప్రజల్లో ఉంది. తాజాగా ఆ ప్రశ్నకు సమాధానం లభించిందని రాష్ట్ర ప్రభుత్వ స్పష్టం చేసింది. ఇన్నాళ్లుగాఎదురుచూస్తున్న కీలక పథకాలను ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను అమలు చేసేందుకు అధికారులు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పథకాల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.అసలైన లబ్ధిదారుల వివరాలను ఆయా గ్రామ,మండల, జిల్లా సభలు ఏర్పాటు చేసిన వారి వివరాలను వెల్లడించాలని దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాలు,లబ్దిదాల ఎంపిక చేసి..ఆయా వివరాలను గ్రామాల్లో గ్రామ సభలు.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు, డివిజన్ సభలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ పథకాల కోసం అర్హుల వివరాలు, లబ్ధిదారుల జాబితాను ఆ సభల్లోనే ప్రకటించాలని తెలిపారు. జనవరి 15వ తేదీలోగా అన్ని పథకాల అమలుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రుల సమక్షంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. జనవరి 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఒకేచోట రేషన్ కార్డు, వ్యవసాయ భూమికి మాత్రమే రైతు భరోసా**

రేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక విషయాలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఒక వ్యక్తికి ఒకేచోట రేషన్ కార్డు ఉండాలని సూచించారు.వేర్వేరు ప్రాంతాల్లోఉండే విధానానికి పులిస్టాప్ పెట్టినట్లు స్పష్టం చేశారు. ఒకటి కంటే ఎక్కువ మొత్తంలో రేషన్ కార్డులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇక పై ఒక రేషన్ కార్డు మాత్రమే అని వివరించారు.ఇక రైతు భరోసా పై స్పష్టమైన వివరణ ఇచ్చారు. వ్యవసాయానికి యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. వ్యవసాయం చేయని భూముల జాబితాను ప్రకటించడానికి, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధ్రువీకరించాలని ఆదేశించారు.

నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు–సీఎం రేవంత్ రెడ్డి

ఈనెల 26వ తేదీ తర్వాత తాను అన్ని జిల్లాల్లో పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా.. కఠిన చర్యలు తప్పవని తీవ్ర హెచ్చరికలు చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు సహా అన్ని పథకాల అమలుకు సంబంధించి అన్ని అంశాలపై చర్చించారు. ఇక భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తైనం దున.. ఈనెల 26వ తేదీన జరిగే గణతంత్ర వేడుకల రోజున ఈ నాలుగు పథకాల అమలుకు కాంగ్రెస్ సర్కార్ శ్రీకారం చుట్టనుంది.వేర్వేరు ప్రాంతాల్లో ఉండే విధానాన్ని ముగించాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వన్ రేషన్.. వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నట్లు చెప్పారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించినట్లు చెప్పారు. అందులో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తొలి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు.సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించగా సీఎం, డిప్యూటీ సీఎం సహా మంత్రులు,అధికారులు పాల్గొన్నారు.

# నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

### -సద్వినియోగం చేసుకోవాలని కోరిన టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు

**కూకట్ పల్లి, జనవరి 11, ప్రజా కలం ప్రతినిధి:** జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది



బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. బండారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు.

ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టులు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో, ఆర్ బి సి లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com